10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

గుంటూరు పల్నాడు తిరుపతి

బాపట్ల । ప్రకాశం । నెల్లూరు



### వర్షాకాలం అయినా, ఎండకాలమైనా ఈరోడ్లో

# ముక్కుమూసుకోవాల్సిందే..!

**మున్సిపాలిటీ కి పట్టని ఈ రోడ్డు**

**ఇక్కడ మినీ డంపింగ్ యార్డ్**

**పందులు స్వైర విహారం దుర్గంధ వాసనలు**

**ప్రజలు రోగాల భారిన పడిన**

**కూడా పట్టించుకోరా???**

**ఫోటోలకు మాత్రమే అదికారులు పరిమితం!!**

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కోటగడ్డ వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్సి బాలికల హాస్టల్ మధ్యగల రోడ్డు లో ఎండాకాలం అయిన వర్షాకాలమైనా ముక్కునవ్రేలేసుకుని ఆప్రాంత ప్రజలు తిరగాల్సిందే ' వర్షాకాలంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై బురద మురికి నీరు చేరి అడుగుతీసి అడుగువేయలేని దుస్థితి కాకుండా ఇక్కడే చెత్త చెదారం వేయటం' ఎండాకాలంలో పట్టణం లో బండ్ల ద్వారా సేకరించిన చెత్తను ఇక్కడ డంపింగ్ చేసితీరు బాటుగా తరువాత వారి ఇష్టం వచ్చినట్లు డంపింగ్ యార్డుకు తరలిస్తారు .ఇక్కడ చెత్త డంపింగ్ చేయటంవలన పందులు ,కుక్కలు ఇతర జీవాలు స్వైర విహారం చేస్తుండటం వల్ల దుర్గంధం ,దుర్వాసన లు వేదజల్లుతుంటాయి . ఇలా రోడ్డుపైనే చెత్తాచెదారం పడేసి మినీ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు. దీంతో పాదచారులు , వాహన చోదకులు ఈరోడ్లో వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిందే భరించలేని దుర్వాసనే కారణం అందుకే వర్షాకాలమైనా, ఎండాకాలమైన ఈరోడ్ లో ఒకటే!

ఈదుస్థితిపై ఈప్రాంత ప్రజలు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ ప్రాంతంలోనే ఒక ఎస్సీ ' బీసీ బాలికల వసతి గృహాలు' జెడ్పి బాలుర పాఠశాల జూనియర్ కళాశాల లు వున్నాయి – ఈ మినిడంపింగ్ యార్డ్ దోమల ఉత్పత్తి కేద్రం గా మారి ఆప్రాంతవాసులను రోగాల భారినపడుతున్నామని వాపోతున్నారు' నిత్యం ఈ విధంగా చెత్తాచెదారంను రోడ్లపైనే వేయడం వల పందులు స్వైర విహారం దుర్గంధ వాసన వెదజలుతుందని ఓవైపు ప్రజలు జ్వరాలతో అల్లాడుతుంటే రోడ్లపై చెత్తాచెదారం వేయడం వలన ప్రజల తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ కమీషనర్ గారు ఒక్కసారి ఈరొడ్ దుస్థితిని గమనించమని కోరుతున్నారు.



### రాళ్లపాడు రైతుల పంటకు

# నీరు అందించే బాధ్యత నాది






**లింగసముద్రం పెన్ పవర్, నవంబర్ 1**

మండలం రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో ఈరోజు అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధికారులు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాజెక్టులో ప్రస్తుతం 17 అడుగుల నీరు ఉందని, ఆయకట్టు కింద ఉన్న రైతులు నారుమళ్లకు నీరు విడుదల చేయుటకు అధికారులతో చర్చించి తేదీ నిర్ణయిస్తామని తెలిపారు. ఈ సీజన్లో రాళ్లపాడు ప్రాజెక్టు కింద ప్రతి రైతు పొలానికి నీరు అందించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు కేటాయించిన 1.5 టిఎంసి నీరు కచ్చితంగా ప్రాజెక్టుకు చేరేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అందరి సహకారంతో గత ఐదేళ్లలో సాగుకు నోచుకోని ఆయకట్టు రైతు పొలాలకు కూటమి ప్రభుత్వంలో నీరు అందించి వరి పంట పండించేందుకు రైతులు కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, సోమశిల నుంచి మనకు రావాల్సిన నీటి వాటాను కూడా సక్రమంగా ప్రాజెక్టుకు తీసుకురాలేకపోయారని, ప్రాజెక్టుపై సరైన పర్యవేక్షణ లేక ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని కనీసం కాలువల్లో పూడిక కూడా తీయలేకపోయారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రుల సహకారంతో ప్రాజెక్ట్ నిర్వహణకు 36 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం రాళ్లపాడు ఎడమ, కుడి కాలువలలో పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనులు రెండు రోజుల్లో పూర్తవుతాయని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు పర్యవేక్షణకు 8 మంది లస్కర్ లను నియమించడం జరిగిందని తెలిపారు.సోమశిల ప్రాజెక్టు నుంచి మనకు రావాల్సిన వాటా 1.5 టిఎంసి నీటిని ప్రాజెక్టుకు నింపే బాధ్యతను సోదరుడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ఉత్తర కాలువపై ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరగతిన ప్రాజెక్టుకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు.. సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్ట్ కు నీరు చేరే ఉత్తర కాలువపై అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ప్రాజెక్టుకు రోజుకు ఎంత మొత్తంలో నీరు చేరుతుందో వివరాలను తమకు తెలపాలని ఎమ్మెల్యే అధికారులు సూచించారు.కందుకూరు నియోజకవర్గం వర్షాదారిత ప్రాంతం కావడంతో ప్రాంతం కావడంతో త్రాగు, సాగు నీరు ఇబ్బంది లేకుండా వెలుగొండ ప్రాజెక్ట్ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చేలా ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కలిగిరి మండలం జిర్రావారిపాలెంలో గ్రామం వద్ద సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు నీరు ప్రవహించే ఉత్తర కాలువపై నీటి ప్రవాహం సక్రమంగా జరగటం లేదని ఆయకట్టు రైతుల ద్వారా తెలుసుకొని, ఇటీవల ఎమ్మెల్యే సొంత నిధులతో పైపు కల్వర్టు నిర్మాణం, మట్టి పూడికను తీపించి ప్రాజెక్టుకు నీరు సక్రమంగా చేరేందుకు తీసుకున్న చర్యలపై రాళ్లపాడు ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, రాళ్లపాడు ప్రాజెక్ట్ గ్రామ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# ల్యాబ్ ల దోపిడీ!



**రోగ నిర్ధారణ పరీక్షల వెనుక చీకటి కోణం**

**ఆదాయ వనరుగా రక్త, గళ్ల, మూత్ర పరీక్షలు**

**పుట్టగొడుగుల్లా డయాగ్నస్టిక్ కేంద్రాలు**

**ఒక్కో డయాగ్నస్టిక్ సెంటర్ లో ఒక్కో విధంగా ధరల వసూళ్లు**

**కమీషన్ల కోసం అవసరం లేకున్నా టెస్టులు రాస్తున్న వైద్యులు**

**స్కానింగ్ సెంటర్లతోనూ రహస్య ఒప్పందాలు**

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు నవంబర్ 01**

జిల్లాలో వైద్యం పేరిట పెద్ద వ్యాపారమే సాగుతుంది. ఇందులో రోగులు మానసికంగా, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. కొంతమంది వైద్యులు, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రి యాజమాన్యాల ధనదాహం వల్ల వైద్యం వ్యాపారంగా మారింది. అన్నింటిలో వాటాలు, కమీషన్ల యావతో రోగులను ముంచుతున్నారు. ఎవరైనా జబ్బుకు గురయితే మొదటిగా రక్త గళ్ల, మల, మూత్ర పరీక్షలకు వైద్యులు ప్రాధాన్యత ఇవ్వడం సహజం. అయితే వీటిని ప్రధాన ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారు. అందువల్లే ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ప్రస్తుతం ఏ ఆసుప త్రికి వెళ్లినా కనీసంగా మొదటిరోజే మూడు, నాలుగు పరీక్షలు చేసుకోకుండా రోగి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ అనవసర పరీక్షల వెనుక ఓ. పెద్ద చీకటి కోణం దాగుంది. జిల్లాలో ఆస్పత్రులు ఏ విధంగా పుట్టుకొచ్చాయో అదే తరహాలో పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా డయాగ్నస్టిక్ట్ సెంటర్లు, ల్యాబ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం ప్రతి ఆసుపత్రికి ఓ అటాచ్డ్ ల్యాబ్ ఉందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గతంలో నిపుణులైన టెక్నిషియన్లు ల్యాబ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లను నిర్వహించేవారు. ఇకవైద్యులు పరీక్షల నిమిత్తం అత్యవసరం అయితే మినహా ల్యాబ్లకు రోగులను పంపేవారు కాదు. పైగా గతంలో రోగికి ఎంత తీవ్రమైన ఆనారోగ్య సమస్య ఉన్నా.. మొదట వారం రోజులు మందులు రాసిచ్చిన తర్వాత కూడ రోగికి జబ్బు తగ్గకపోతే రక్త పరీక్షలు ( సీబీపీ), ర్యాండమ్, బ్లడ్, షుగర్ (ఆర్బిఎస్), కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ ( సీయూఈ) మూడు పరీక్షలు రాసేవారు. ఈ పరీక్షల్లో వచ్చే రిపోర్ట్ ను బట్టి రోగం నిర్ధారించేవారు. అప్పటికి ఇంకా తేలకపోతే ఇన్పెషెంట్ గా చేర్చుకొని చికిత్స అందించేవారు. కాని ప్రస్తుతం ఇప్పుడు ఆసుపత్రికి వెళ్లింది సరే నాడిని పట్టుకునే కొందరు వైద్యులు ఓపి పెషంట్ కే కనీసంగా మూడు నుంచి నాలుగు పరీక్షలు రాసిస్తూ దోపిడికి పాల్పడుతున్నారు..

జపుట్టగొడుగుల్లా డయాగ్నస్టిక్ట్ కేంద్రాలుజ.....: ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత ఉన్నవారే డయాగ్నక్ సెంటర్లను నిర్వహించాల్సి ఉండగా, అర్హత లేని వారు సైతం సెంటర్లను ఏర్పాటు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రక్త,గళ్ల, మల మూత్ర కేంద్రాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తులో జోగుతుంది. దీంతో అనారోగ్యంకు గురైన రోగులను వైద్యులతో పాటు డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహాకులు దోపిడి చేస్తున్నారు. వైద్యులు సిపార్స్ చేసిన డయాగ్నస్టిక్ సెంటర్లోనే రక్త పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. అందుకు భిన్నంగా రోగి మరో డయాగ్నక్ సెంటర్లో పరీక్షలు చేయించుకుంటే ఆరిపోర్టులు సక్రమంగా లేవంటూ వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాను సిపారస్సు చేసిన డయాగ్నక్ సెంటర్లో పరీక్షలు చేయించుకుని వస్తేనే వైద్యం చేస్తానని



సాధారణ వైద్యుల వద్ద నుంచి నిపుణులైన వైద్యుల వరకు రోగులపై వత్తిడి తెస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. దీంతో గత్యంతరం లేక వైద్య పరీక్షల నివేదికలు ఉన్నా, వైద్య సిపారస్సుల మేరకు డయాగ్నస్టిక్ట్ సెంటర్లోనే మరోసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం పరిపాటిగా మారింది.

జఅడ్డగోలుగా ఫీజుల వసూళ్లుజ... ! కొంత మంది వైద్యులు తమ అసుపత్రులకు అనుబంధంగా ఉన్న అర్హతలేని డయాగ్నస్టిక్ సెంటర్లకు వైద్య పరీక్షల కోసం సిపారస్సులు చేస్తున్నట్లు ఆరోఫణలున్నాయి. ప్రధానంగా డయాగ్నక్ సెంటర్లపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా వైద్య, ఆరోగ్యశాఖ నియంత్రణ లేకపోవడంతో రోగులు నిత్యం దోపిడికి గురవుతున్నారు. తమకు కమీషన్లు వచ్చే డయాగ్నక్ సెంటర్లకు మాత్రమే వైద్యులు రోగులను సిపారస్సు చేస్తున్నారనే ఆరోఫణలున్నాయి. ఓరోగి చేయించుకునే పరీక్షలపై 30 నుంచి 50శాతం వరకు కమీషన్ అందుతు న్నట్లు సమాచారం. రోగి అనారోగ్యంకు సంబందించి వైద్య పరీక్షలు చేయించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా కమీషన్ల కోసం కొంతమంది వైద్యులు అవసరం ఉన్నా, లేకున్నా వివిధ పరీక్షలు రాస్తున్నారు. వైద్యులకు కమీషన్లు ఇవ్వాల్సి ఉండటంతో డయాగ్నక్ సెంటర్ల నిర్వహాకులు కూడా రోగుల నుంచి భారీ ఫీజులను వసూళ్లు చేస్తున్నారు. రోగ నిర్ధారణ టెస్టులకు ఫీజులు ఇలా వసూళ్లు రక్తంలో కొవ్వు నిల్వల కోసం చేయించే లిపిడ్ ప్రొఫైల్ టెస్టుల విషయంలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోఫణలున్నాయి. లిపిడ్ ప్రొఫైల్ టెస్టుకు రూ.500, కిడ్నీ ప్రొఫైల్ రూ. 650, లివర్ టెస్టుకు రూ.500, థైరైడ్కు రూ. 500, బ్లడ్ యూరియాకు రూ.150, యూరిక్ యాసిడ్కు రూ.200, ఎలక్ట్రోలైట్స్ టెస్టుకు రూ.500, టైఫాయిడ్, మలేరియా నిర్ధారణకు రూ.150, షుగర్ టెస్టుకు రూ. 100, డెంగ్యూ నిర్ధారణ టెస్టుకు రూ.800 నుంచి రూ. 1200, బ్లడ్ గ్రూప్ నిర్ధారణకు రూ.100, క్యాల్షియం పరీక్షకు రూ.200, కామెర్ల పరీక్షకు రూ.200, హెచ్ఐవీ పరీక్షకు రూ.250, హెచ్బీ పరీక్షకు రూ. 100 వసూళ్లు చేస్తున్నారు. ఒకే డయాగ్నస్టిక్ సెంటర్లో వైద్యులకు ఇచ్చే కమీషన్ బట్టి వివిధ రకాల ఫీజులు వసూలు చేస్తున్నారు. డయాగ్నక్ సెంటర్ల వద్ద వివిధ పరీక్షలకు సంబంధించి ధరల పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉన్నా జిల్లాలో ఎక్కడ అమలు చేయడం లేదు.

**కార్పోరేట్, ప్రవేట్ ఆసుపత్రుల్లో మరింత దోపీడీ....**

కార్పోరేట్ ఆసుపత్రుల్లో పీజుల దోపిడి మరింత ఎక్కువగా ఉంది. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వద్ద సరైన నియంత్రణ లేదంటున్నారు. ఇదే అసరాగా చేసుకొని వైద్యులు, డయాగ్నక్ సెంటర్ల నిర్వహాకులు రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారు. అర్హత లేని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు కూడ రక్త పరీక్షలు రాయడం గమనార్హం. డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహాకులు ఇచ్చే నివేదికలు వ్యాధి సోకిందా లేదా తదితర వివరాలు పొందుపరచడంతో వాటిని బట్టి ఆర్ఎంపిలు తమకు తెలిసినా వైద్యంను రోగులకు చేస్తున్నారు. డయాగ్నక్ సెంటర్ల వద్ద రక్త గళ్ల, మల,మూత్ర పరీక్షలకు సంబంధించి ధరల పట్టికనుఏర్పాటు చేయాలి. అయితే ఎక్కడ చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఈ ల్యాబ్ల నిలువ దోపిడీని నివారించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో





**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 1**

గారపేంట ఆశ్రమ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేసిన పుల్లల చెరువు మండల అధికారి వసంతరావు నాయక్. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.తదనంతరం పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల విషయమై ఆరాతీశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ప్రిన్స్ పాల్ కు సూచించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు.విద్యార్దుల శక్తి సామర్థ్యాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నార లేదని రికార్డ్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులను ఆహారం అందించే విధానం,మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలించాలన్నారు.అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థి,విద్యార్థినీలను ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పాఠ్యపుస్తకాలను నుండీ కొన్ని ప్రశ్నలు అడి వారి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్దులకు చదువుచెప్పడంలో కానీ, భోజన మెనూలో కానీ పొరపాట్లు చేస్తే కఠనంగా వ్యవహరిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ప్రిన్స్ పాల్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పుల్లల చెరువు మండల కేంద్రంలో పింఛన్ కార్యక్రమంలో పాల్గొనీ ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు, వికలాంగులకు,వృద్దులకు పింఛన్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఎర్రబాలెం సి.పి.ఎం. చొరవతో నీటి పరిష్కారం




**దొనకొండ నవంబర్ 01 పెన్ పవర్**

మండల కేంద్రంలోని ఎర్రబాలెం ఊర్లో చెడిపోయిన డీప్ బోర్ మోటర్ ని తీసివేసి కొత్త మోటార్ బిగిచడం జరిగింది. చెడిపోయిన డీప్ బోర్ మోటర్ నేటికీ 73 రోజులు అయింది అయితే సిపిఎం మరియు గ్రామస్తుల పోరాట ఫలితముగా దొనకొండ ఎంపీడీవో ఎం శ్రీదేవి గారు గారు ఏవో ఎస్ ఎన్ డి దావూద్ గారు పంచాయతీ సెక్రెటరీ డేవిడ్ గారు మరియు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి దొనకొండ గ్రామపంచాయతీ అయినా ఎర్రబాలెం ఊర్లో డి బోర్ కి కొత్త మోటర్ బిగించడం నీటి సమస్యను పరిష్కరించడం వల్ల ఎర్రబాలెం గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య కుందుర్తి చిన్న నరసింహులు ఐలూరి రమణయ్య టిడిపి నాయకులు మోడీ మొద్దు అంజయ్య పెద్ద సుబ్బయ్య గ్రామస్తులు యన్నా బత్తుల రమణయ్య, చిన్నా అన్న వెంకటేశ్వర్లు శ్రీను రమణయ్య, అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఎం శ్రీదేవి గారికి ఏవో ఎస్ ఏం డి దావూద్ గారికి, పంచాయతీ కార్యదర్శి డేవిడ్ గారికి మరియు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులకు సిపిఎం దొనకొండ మండల కమిటీ తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**పెన్ పవర్ పామూరు నవంబర్ 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కూటమి నేతలు తో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ మద్రాస్ ప్రెసిడెన్సిలో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమర నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, అమీర్జాన్, కొండిశెట్టి రమణయ్య, పందిటి హరీష్, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, చిన్న హజరత్,విజయ్ కుమార్ చారి, శేషం మోసే, వేణు, బాలకొండలరావు , గోపాల్,శ్రీను, ఆర్యవైశ్య సోదరులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జీవి అరవిందను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు




**పెన్ పవర్ పామూరు నవంబర్ 1**

పట్టణములోని పంచాయితీ కార్యాలయం నందు శుక్రవారం కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జీవి అరవింద ను మర్యాదపూర్వకంగా కలిసినా శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు. అనంతరం టిడిపి మహిళ నాయకురాలు జగదాబి రమణమ్మ , పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఢైండే శివశంకర్, జాజం శ్రీనివాసులు, జగదాబి మాలాద్రి , జాజం సుబ్బారావు, అంబవరపు శ్రీనివాసులు, జగదాబి రమణమ్మ, ఢైండే రామాంజి, జగదాబి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గృహిణిలు చంద్రబాబుకు రుణపడి ఉండాలి




**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 1**

పుల్లల చెరువు మండలంలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ టీడీపీ నాయకులన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ దీపం-2 పథకంగా వ్యవహరిస్తున్న ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి తొలివిడతగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి అయ్యే మొత్తం రూ.894 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారని మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.55 కోట్ల లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు ఆయన అన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో సోషల్ మీడియాలో జరిగే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. ఒకవేళ ఉచిత సిలిండర్ల పథకానికి సంబంధించి ఏదైనా సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబరు 1967 అందుబాటులో ఉందన్నారు. అలాగే ఈ దీపం పథకానికి అవసరమైన నిధుల్ని ప్రభుత్వం విడుదల చేశారనారు.పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో మహిళా లబ్ధిదారులకు అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్లను అందించారు. ఆనంతరం పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ పథకం కింద నాలుగు నెలలకో సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా ఇస్తోంది ప్రభుత్వం. ఈ పథకానికి రాయితీ రూపంలో ఏడాదికి రూ.2,684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసిందనీ సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ మహమ్మద్ నయుమ్,ఎంపీడీవో వసంతరావు నాయక్, ఎస్సై సంపత్ కుమార్ డిప్యూటీ తహసిల్దార్ కిరణ్, ఈ వార్డి శ్రీనివాసరావు, ఏపీఎం వెంకటయ్య, టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి,కాకర్ల కోటయ్య, గజ్వేల్లి భాస్కర్, సర్పంచ్ ఓబులేసు మేడికొండ లక్ష్మణ్, మేడికొండ అనిల్, ఎంపీటీసీ రాధ గ్యాస్ ఏజెన్సీ శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న షేక్ గౌస్ బాషా(నబిష) , కావిటి సుబ్బయ్య, ఖజా రహమతుల్లా, పత్తు మస్తాన్ , హాజీ గౌస్**



**పెన్ పవర్ పామూరు నవంబర్ 1**

పట్టణంలోని 269 బూత్ ఇంచార్జ్ ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలు మేరకు పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్ బాష, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య(నబిసా), హాజీ గౌస్, పట్టణ అధ్యక్షుడు ఖజా రహమతుల్లా, పత్తు మస్తాన్, మొబీనా మౌలాలి, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# వీరేపల్లి రెవిన్యూ గ్రామసభకు విశేష స్పందన

**సద్వినియోగం చేసుకున్న ప్రజలు.**

**69 అర్జీలు స్వీకరణ: ఎమ్మార్వో లావణ్య.**




**ఉలవపాడు, పెన్ పవర్, నవంబర్ 01**

రెవిన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం తలపెట్టిన రెవిన్యూ గ్రామసభలకు గ్రామాల్లో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తమ పొలాలకి సంబంధించి హద్దులలో తేడా, పేరు కరెక్షన్, మ్యుటేషన్ వంటి తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఈ రెవిన్యూ గ్రామసభలను నిర్వహిస్తోంది. మండలం పరిధిలోని వీరేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవిన్యూ గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. స్థానిక గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రెవిన్యూ గ్రామసభకు అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరై తహశీల్దార్ లావణ్య కు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లావణ్య మాట్లాడుతూ వీరేపల్లి పంచాయితీలో మొత్తం 69 అర్జీలను ప్రజలు తమ సమస్యల పరిష్కార నిమిత్తం అందజేయడం జరిగినదని అన్నారు. వీటిలో అధికంగా తమ పొలాలలో విస్తీర్ణం సర్దుబాటుకు 39 అర్జీలు, మ్యూటేషన్ కొరకు 17, సర్వే నెంబర్ బిన్నాల తప్పులకు సంబంధించి 4, ఇద్దరికి కలిపి ఒకే నెంబర్ వస్తే అటువంటివి విడగొట్టుట పరిష్కారం కొరకు 9 అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ రెవిన్యూ గ్రామసభ ద్వారా వచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపడం జరుగుతుందని తహశీల్దార్ తెలియజేశారు. గ్రామసభను రెవిన్యూ సమస్యల నిమిత్తం వచ్చే అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు, త్రాగునీటితో పాటు భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుమలత, గ్రామ రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, సర్వేయర్ జీవన్, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖాధికారికి శుభాకాంక్షలు తెలిపిన హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

ప్రకాశం జిల్లాకు ఇటీవల నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ.కిరణ్ కుమార్ ని ప్రకాశం జిల్లా హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హిందీ టీచర్స్ యూనియన్ పక్షాన శుభాకాంక్షలు తెలిపి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీతైన ప్రసిద్ధ హిందీ కవి రామ్ధారి సింహ్ దినకర్ చిత్రపటాన్ని బహుకరించారు . జిల్లా విద్యాశాఖాధికారి, హిందీ యూనియన్ నాయకులతో హిందీ సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులు ఏ అంశాలు చదివితే సులువుగా పాస్ అవుతారనే విషయాలపై చర్చించారు. తరగతి గదిలో పూర్తి హిందీ వాతావరణం ఉండాలని, విద్యార్థులల్లో హిందీ పట్ల అభిరుచిని పెంచాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను విడుదల చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.ఎం.ఖాన్, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, జిల్లా అధ్యక్షులు సుభాని, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, కనిగిరి డివిజన్ అధ్యక్షులు రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి హుస్సేన్, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ




**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 1**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు పొదిలిలో చురుగ్గా జరిగింది తెల్లవారుజామున 5 గంటల నుండే సచివాలయాల కు చెందిన సిబ్బంది తమ తమ పరిధిలోని పెన్షనర్ల ఇండ్లకు వెళ్లి పెన్షన్ల సొమ్మును అందజేశారు అయితే తర్వాత సర్వర్ సమస్య కారణంగా కొన్ని గంటల పాటు పెన్షన్ల పంపిణీ నిలిచిపోయింది తర్వాత సర్వ సమస్య తొలగిపోవడంతో సచివాలయాల సిబ్బంది పెన్షనర్ల ఇండ్లకు వెళ్లి పెన్షన్ల నగదును అందజేశారు ఆయా సిబ్బందికి తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా తమ సహాయ సహకారాలు అందజేశారు మొత్తానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పొదిలిలో పండుగ వాతావరణం లో జరిగింది పెన్షన్లు పొందిన లబ్ధిదారులు సచివాలయాల సిబ్బంది తమ ఇండ్ల వద్దకే వచ్చి పెన్షన్ నగదును అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు కాగా పొదిలి పట్టడంతో పాటు మండలం లోని గ్రామాల్లో కూడా పెన్షన్ల పంపిణీ చురుగ్గా సాగింది మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు పొదిలి మండలంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.

## టిటిడి బోర్డు మెంబర్ గా వైద్యం శాంతారామ్‌ను నియమించడం పట్ల

**హర్షం వ్యక్తం చేసిన పెనుబాపల వెంకటేశ్వర్లు**

**కావలి :పెన్ పవర్ నవంబర్ 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతరామ్ ను టీడీపీ ప్రభుత్వం టిటిడి బోర్డు మెంబర్ గా ఇటీవల నియమించడం పట్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి మరియు నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మనులకు అన్యాయం జరిగిందని, నూతనంగా ఏర్పడిన ఎండీఏ ప్రభుత్వం నాయి బ్రాహ్మణ సంఘాన్నీ గుర్తించి ఉన్నతమైన పదవు లు కట్టబెట్టడంపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు.

# బాణసంచా... ధరలమోత..!

:నాలుగు శాఖల అధికారులకు మామూళ్ళు
:తారాస్థాయికి తారాజువ్వలు ధరలు
:బాణసంచా కొనలేని సామాన్య ప్రజలు
:ధనవంతులకే పరిమితమైన టపాసులు
:పెరిగిన టపాసుల దుకాణాల సంఖ్య
:టపాసుల అమ్మకంలో సగం లాభం
: ప్రభుత్వ శాఖలకు టపాసులు ఫ్రీ
:టపాసుల వ్యాపారులకు లైసెన్స్ తప్పనిసరి
:మామూళ్లకు వ్యాపారులు మటాష్
:ఆ వ్యాపారులను అందరూ బెదిరించే వారే






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు నవంబర్ 1**

దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాలు పెట్టాలంటే అంత ఆషామాషి కాదు. ఇందుకు అన్ని శాఖల లైసెన్సులు కావాలి. అన్ని శాఖల అధికారులకు మామూలు ఇవ్వాల్సి వస్తుందని దుకాణదారులు ఆవేదన చెందుతున్నారు. మామూళ్లతోపాటు పండగ రోజున అందరికీ ఉచితంగా బాణసంచా కూడా ఇవ్వాల్సి వస్తుందని దుకాణదారులు తెగ బాధపడుతున్నారు. అధికారులకు ఇచ్చిన మామూలు భారాన్ని ప్రజలపై వేస్తున్నారు. టపాసుల ధరలు అమాంతం పెంచి ఆకాశాన్ని తాకేలా చేస్తున్నారు: దీపావళి పండుగ పర్వదినం ఈనెల 31వ తేదీ గురువారం జరిగింది. పండుగను అన్ని వర్గాల ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించు కుంటారు. పండుగ రోజున పెద్దలకు ధూప, దీప, నైవేద్యాలతో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం టపాసులు కాల్చి కేరింతలతో సంబరాలు చేసుకుంటారు. టపాసుల కోసం ఒక్కొక్క నియోజకవర్గంలో దాదాపు కోటి రూపాయలు వృధాగా కాలుస్తున్నట్లు అంచనా. దీపావళి పండుగ అందరిది అయినప్పటికీ, టపాసులు కాల్చడం కొందరి వంతే అయ్యింది కేవలం ధనవంతులు మాత్రమే టపాసులు కొనుగోలు చేసి కాలుస్తున్నారు. నిరుపేదలు పండుగకు పిండివంటలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. టపాసులు కొనే స్తోమత లేక టపాసులు కాల్చే చోటకు వెళ్లి కళ్లప్పగించి చూస్తూ పైకి సంబరపడుతున్నప్పటికీ లోపల తాము టపాసులు కాల్చలేదన్న బాధను దిగమింగుకుంటున్నారు. దీనికి కారణం తారాజువ్వల ధరలు తారాస్థాయికి చేరడమే అని చెప్పవచ్చు.వంద రూపాయలు ఇస్తే కనీసం రెండు రకాల టపాసులు కూడా చేతికి రావడం లేదు.కనీసం వెయ్యి రూపాయలు పెడితే కానీ కొన్ని టపాసులు కాల్చే అవకాశం ఉంది. టపాసుల దుకాణం ఏర్పాటు చేయాలంటే దుకాణం దారుడు ముందుగా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి తర్వాత సంబంధిత శాఖల వద్ద అనుమతి తీసుకోవాలి. దుకాణాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేయాలి. లైసెన్స్ రెన్యువల్ చేసుకున్న వారు దుకాణం పెట్టడానికి వీల్లేదు. పైగా బాణసంచా స్థాకును పట్టణానికి దూరంగా ప్రత్యేక గోదాములో నిల్వ ఉంచుకోవాలి. నాలుగు గోడల ఇండ్ల మధ్య బాణసంచాను స్టాక్ పెడితే అలాంటి వారిపై చర్యలు తీసుకునేందు కు అధికారులకు అనుమతి ఉంది.కేవలం సంవత్సరానికి ఒకసారి లైసెన్స్ రెన్యువల్ చేసుకుని బాణసంచా వ్యాపారాన్ని వ్యాపారులు బాహాటంగా నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వానికి వ్యాపార పన్ను ఎగ్గొడుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం బాణసంచా వ్యాపారులు వ్యాపార పన్ను ఎగ్గొడ్తున్నారు. అంత జీరోతోనే వ్యాపారం చేసి కాసులు మిగిల్చుకుంటున్నారు.

**నాలుగు శాఖలకు మామూళ్లు, టపాసులు...:** దీపావళి పండుగ వచ్చిందంటే నాలుగు శాఖల అధికారుకు అమ్యామ్యా చెల్లించాల్సిందే. దీనికి తోడు పండుగ రోజున బాణసంచా ఉచితంగా ఇవ్వాల్సిందే. ఆయా శాఖల సిబ్బంది వచ్చి అధికారులు పేర్లు చెప్పి బాణసంచాను పట్టుకెళు ్తన్నారు. అమ్యామ్యాతో పాటు బాణసంచా పట్టుకెళ్లే మొత్తానికి మూడు రోజుల్లో అధికారులు అనధికారులు కలిసి బాణసంచా వ్యాపారులను బాగానే ఇబ్బందిపెట్టి దొరికినవాటికి దోచుకుంటున్నారు.

నాలుగు శాఖలు అధికారులకు వ్యాపారులు అమ్యామ్యాలు పుచ్చుకుంటున్నా అధికార, సిబ్బందికి ప్రజలకు బాగా తెలుసు. వీరందరికీ ఇవ్వడానికే ఒక్కో వ్యాపారికి లక్ష రూపాయలు వరకుఖర్చు అవుతుంది. వీటితోపాటు బాణసంచా తెచ్చిన డబ్బుకు వడ్డీ లెక్కేసి, వ్యాపారులు జనంవద్ద వసూలు చేస్తున్నారు. అందు వల్లనే టపాసుల ధరలు అమాంతం ఆకాశానికి అందేలా పెరిగిపోయాయి.

**వ్యాపారులను అందరూ బెదిరించేవారే...:** బాణసంచా వ్యాపారులను అందరూ బెదిరించేవారే. అధికారులు మొదలుకొని అనధికారులు వరకు వారిని బెదిరించేవారి సంఖ్య అధికం అయిపోయింది. మూడు రోజులు చేసుకునే వ్యాపారానికి ముప్పుతిప్పలు పెడుతున్నారు. వ్యాపారం చేసుకునే దానికంటే బెదిరించే వారితో బాణసంచా వ్యాపారులకు తలనొప్పిగా మారి పోయింది. కొందరైతే బాణసంచా దుకాణాల వద్ద తిష్ట వేసుకుంటున్నారు. వారు ఏదో తమకు బాకీ ఉన్నారన్నట్టు చీటికిమాటికి సైగ చేసి అడుగుతూ ఉంటారు.వారు ఈతలనొప్పి తట్టుకోలేక మామూళ్ళు ఇచ్చేస్తున్నారు.

**పెరిగిన దుకాణాల సంఖ్య..:** జిల్లాలో బాణసంచా దుకాణాల సంఖ్య ఈసంవత్సరం బాగానే పెరిగిందని చెప్పవచ్చు.గతంలో ఒక్కొక్క నియోజకవర్గంలో కేవలం ఐదారు మందికి మాత్రమే బాణసంచా వ్యాపారం చేయడానికి లైసెన్సులు ఉండేవి. కానీ కొన్ని సంవత్సరాలనుండి అన్ని నియోజకవర్గాలలో ఎక్కువమంది లైసెన్సులు పొందుతున్నారు. ఇందులో ఏదో భారీ లాభం ఉంది అన్నట్టు లైసెన్స్ తెచ్చుకునేందుకు ఎగబడుతున్నారు. అంతేకాకుండా చాలామంది పాత వ్యాపారులు వ్యాపారం చేయడం వల్లవచ్చే తలనొప్పులు తట్టుకోలేక లైసెన్సులు వేరేవారికి ఇస్తున్నాం బాణసంచా లైసెన్స్ అద్దెకి తీసుకున్న వారే రెన్యువల్ చేయించుకుని, లైసెన్స్ దారునికి కాస్త కూడా ముట్ట చెబుతున్నారు.

## మట్కా జూదరుల అరెస్టు

**8400 నగదు స్వాధీనం**



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

గిద్దలూరుపట్టణం లోని,కొమ్మరకట్ట సెంటర్ లో శుక్రవారంనాడు మట్కా జూదం ఆడుతున్న 5 గురుని పట్టుకొని వారి వద్ద నుండి 8400 అమౌంట్ స్వాధీనం చేసి అరెస్ట్ చేశామని గిద్దలూరు అర్బన్ సీఐ. కె సురేష్ తెలిపారు. మట్కా ,పేకాట తదితర జూదాల పై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రకాశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు దీపావళి ఘన స్వాగతం







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1:**

దీపావళి పండుగ దినోత్సవ సందర్భంగా కాలేజీకి వచ్చిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రధాన ద్వారం వద్ద 1000 వాలా, చిచ్చుబుడ్లు, షాట్ లు వెలిగించి శ్రీకాంత్ ను ఆహ్వానించారు. తదనతరం బాలికల హాస్టల్ గేట్ వద్ద వివిధ రకాల టపాసుల దివ్య కాంతులతో వసతి గృహ ఆవరణలోకి తీసుకెళ్లారు. అక్కడ సెంటర్ బ్లాక్ వద్ద శ్రీకాంత్ తో 200 షాట్ ల టపాసులను వెలిగింతకు శ్రీకారం చేయించారు. విద్యార్థులంతా కాలేజీ పంపిణీ చేసిన కాకర పువ్వులు వెలుగులతో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. హాస్టల్ వద్ద విద్యార్థినులు మట్టి దీపాల జ్యోతులతో వెలుగులద్దారు. అంతకుముందు హాస్టల్ ఆవరణలో, కాలేజీ కరస్పాండెంట్ రామయ్య కార్యాలయం వద్ద రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఆఫీసు వద్దకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ రాగానే బాలుర హాస్టల్ విద్యార్థులు, బాలికలు మిగతా యాజమాన్య ప్రతినిధులను తోడ్కొని వచ్చి వివిధ రకాల టపాసులతో ఆనందోత్సాహాలతో వాతావరణాన్ని ఆహ్లాద పరిచారు. రామయ్య- ధనలక్ష్మి దంపతులుకు, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ శ్రీనివాసులకు, ఫస్ట్ యర్ లెక్చరర్లు జి. ప్రసాదు, బాల బ్రహ్మాచారీలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు,ఏవో దాసరి కొండలరావు పాల్గొన్నారు.

## శివాజీ ట్రైల్ టెక్ కు ప్రకాశం విద్యార్థులు ఎంపిక




**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

శివాజీ ట్రైల్ ట్రెక్ చారిత్రాత్మక సమీపంలోని పశ్చిమ కనుమలలో ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది. కొల్హాపూర్ నగరం, మహారాష్ట్ర. ఈ సంఘటనకు పన్హాలా యొక్క ప్రసిద్ధ ముట్టడి పేరు పెట్టారు కోట ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క చారిత్రాత్మక ఎస్కేప్.ట్రెక్కర్లు అనుసరిస్తారు. శివాజీ మహారాజ్ అనుసరించిన మార్గం అద్భుతమైన చరిత్ర యొక్క అవశేషాలను ఎదుర్కొంటారు. పన్హాలా యొక్క భారీ కోట అతను చారిత్రక యుద్ధ క్షేత్రం పవన్ఖిండ్ (పవిత్రమైన అపవిత్రం) గొప్ప మరాఠా యోధుల వైభవాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఎస్ టి టి జాతీయ స్థాయి శిబిరం కావడంతో ప్రతి సంవత్సరం డీజీ ఎన్సిసి వారు ప్రతీ ఏటా ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంప్ శివాజీ ట్రైల్ ట్రెక్ నవంబర్ 6 నుండి 16 వరకు నిర్వహించడం ఆనవాయతీ.మహారాష్ట్ర డైరెక్టరేట్ తరపున ఎన్సిసి జిపి, కొల్హాపూర్ లో ఈ క్యాంపు నిర్వహించబడుతుంది ఈ క్యాంపులో మొత్తంగా 130 మంది సీనియర్ బాలురులు 17 డైరెక్ట్ రేట్స్ నుండి పాల్గొననున్నారు. కాగా గుంటూరు గ్రూప్ అండర్ లో ఉన్నటువంటి 34 ఆంధ్ర బెటాలియన్ అండర్ లో ఉన్నటువంటి 185ఏ కాయ్ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు డి.పకీరియా, డి.లిఖిత్ కుమార్, నరేంద్ర ఉండటం గర్వకారణం ప్రకాశం జిల్లా మొత్తం మీద ఈ క్యాంప్ కు ముగ్గురు మాత్రమే ఎంపిక కావడం అదికూడా ప్రకాశం విద్యార్దులు కావడం గర్వకారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు.

## నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

కందుకూరు నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఈరోజు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. అమరజీ విచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరజీవి చేసిన త్యాగాలను ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, కాకుమాని ప్రవీణ్ కుమార్ కొనియాడారు. అమర జీవిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు మురారి శెట్టి సుధీర్ కుమార్, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట కిషోర్, శ్రీ కోదండ రామాలయ అధ్యక్షులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షులు కోట వెంకట నరసింహం, ఆర్యవైశ్య నాయకులు తాతా లక్ష్మీనారాయణ, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, బొగ్గవరపు నరసింహ, ఇస్కాల మధు, రవ్వా శ్రీను,ఇన్నమూరి శ్రీను, చీదెండ్ల కృష్ణ, మురారిశెట్టి వెంకటేష్,గుర్రం అల్లూరయ్య, మద్దాళి నాగరాజా,వేముల సుధాకర్, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల సురేంద్ర,కనుమర్లపూడి నరసింహారావు తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



## అమరజీవి త్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరు

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**






**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు 58 రోజులు నిరాహార దీక్షను చేసి ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. అమరజీవి మన జిల్లాలో జన్మించి, ఈ భూమిని పావనం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, తాతా లక్ష్మీనారాయణ, కోట కిషోర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, చక్కా వెంకట కేశవరావు, కోట వెంకట నరసింహా, బొగ్గవరపు సత్యనారాయణ, ఇస్కాల మధు, గుర్రం అల్లూరయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 1**



ఒంగోలు తాలూకా పరిధిలోని త్రోగుంట కరవది దేవరంపాడు ఉలిచి గుండాయపాలెం గ్రామాలను తాలూకా సిఐ అజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.ఆ గ్రామాల్లో ఉన్న కొన్ని షాపులలో సందర్శించి అక్కడ గతంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి షాపులను తనిఖీ చేశారు.ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలంలో ఎక్కడా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని సిఐ అజయ్ కుమార్ తెలిపారుతనిఖీల్లో మహిళా ఎస్సై అనిత,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించబడిన డాక్టర్ నూకసాని బాలాజి ని శుక్రవారం గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఒంగోలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో, దుశ్శాలుతో శుభాకాంక్షలు తెలిపారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారంనాడు పట్టణ వివేకానంద కాలని లో ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ దేశ ఆర్థికాభివృద్ధి, ప్రపంచ దేశాల లో భారత్ ను పేరు ప్రఖ్యాతులు తీసుకు రావడం కీలక పాత్ర పోషించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం కోసం సంతోషంగా ముందుకు రావడం కీలక ఘట్టం. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, యువ నాయకులు కె కృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## సర్వర్ మొరాయించినా.. తగ్గని పింఛన్ల జోరు...



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 01**

కొన్ని గంటల సమయం దాదాపుగా ఒక పూట సర్వర్ మొరాయించినప్పటికీ, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు నిరంతర పర్యవేక్షణతో గుడ్లూరు మండలంలో పింఛన్ల పంపిణీ జోరుగా కొనసాగింది. మండలంలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వేకువజామునుండే ముమ్మరంగా ప్రారంభం అయినది. ఎంపీడీఓ ముందుగానే పంపిణీ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టి, ఎటువంటి ఆటంకం తలెత్తకుండా పంపిణీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాయంత్రం చీకటి పడే సమయానికి 94 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినదని, జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం ఇంకనూ కొనసాగిస్తూ 99 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేసే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది అందరూ పెన్షన్ దారులు అందరికీ సమాచారం అందిస్తూ, 100 శాతం పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా ప్రక్రియ కొనసాగుతుందని ఎంపీడీఓ అన్నారు.

## న్యూజిలాండ్‌కు ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1**

తెలుగుదేశం పార్టీ అఖండ విజయోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ లు శుక్రవారం న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించడం, భారీ మెజారిటీతో విజయం సాధించడంతో అక్కడ తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించనున్నారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ లు న్యూజిలాండ్ వెళ్లారు. నవంబర్ మూడు నాలుగు తేదీలు జరిగే వేడుకలలో వారు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించిన నేపథ్యంలో న్యూజిలాండ్ వేదికగా తెలుగువారు వేడుకలను కన్నులు పండుగగా నిర్వహించనున్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు, న్యూజిలాండ్లో పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై వేడుకల్లో ఎమ్మెల్యేలు చర్చించనున్నారు.

# ఆధునిక భారత రూపశిల్పి ....

# సర్దార్ వల్లభాయ్ పటేల్...





26,37

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

స్వాతంత్ర సంగ్రామంలో అసమాన త్యాగాలు చేసిన సమర యోధుడు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసిన ధీరుడు. 530 కి పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి. భారత తొలి ఉప ప్రధానిగా విశేష సేవలు అందించిన రాజనీతిజ్ఞుడు. అఖండ భారత కలలను సాకారం చేసి, భిన్నత్వంలో ఏకత్వంను ప్రపంచానికి చాటి చెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐక్యత దినంగా భారతావని జరుపుకుంటుందని పేర్కొన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం, సామాజిక ప్రయోజనాల కోసం అంతిమంగా జాతీయ ప్రయోజనాల కోసం ఏమి చేసినా, అతను స్వయంగా రాబోవు తరాలకు ఆదర్శంగా నిలిచినాడని. అతని అచంచలమైన దృఢ సంకల్పం, అలుపెరగని ధైర్య సాహసాల సమైక్యతా సారథి, సమగ్రతా వారధి సర్దార్ వల్లభాయ్ పటేల్ యని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి పేర్కొన్నారు .ఆయన జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో అనేకమంది నాయకులు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో దేశానికి విశేష సేవలు అందించారని. ఇటువంటి వారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని. పోరాటం ఆయన రక్తంలో ఉందని. విజయం ఆయన అడుగుల్లోనే ఉంది. బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్లాక దేశ రక్షణ, సమగ్రత కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. సర్దార్ పటేల్ అందరు నేతల్లా ఒకరి ఆదేశాల ప్రకారం నడుచుకునే వ్యక్తి కాదని. అందుకే ఆయనకు ఉక్కుమనిషి అనే గుర్తింపు వచ్చిందన్నారు. వల్లభాయ్ పటేల్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ముఖ్య నాయకుల్లో ఒకరు. 1875, అక్టోబర్ 31న జన్మించిన ఆయనం భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఒక న్యాయవాది. ముందు నుంచి మహాత్మాగాంధీమద్దతుదారుడిగా ఉన్నారన్నారు. 1928లో గుజరాత్‌లో బార్డోలీ సత్యాగ్రహం జరిగిందని. ఇది బ్రిటీష్ పాలనలోని కాలం , శాసనోల్లంఘన ఉద్యమంలో ప్రధాన భాగంగా పరిగణించబడిందన్నారు. వల్లభాయ్ పటేల్ చివరికి ఈ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారని దాని విజయం అతనికి 'సర్దార్' అనే బిరుదును ఇచ్చిందన్నారు.సుమారు 550కి పైగా స్వతంత్ర్య రాజ్యాలను భారత్‌లో కలిపి ఐక్య భారత్ నిర్మాణానికి అలుపెరగని కృషి చేశారన్నారు. మాట వినని నిజాం రాజుపై పటేల్ ఉక్కుపాదం మోపారని. హైదరాబాద్‌పై సైనిక చర్య నిర్వహించి నిజాం పాలనకు అంతం పలికారన్నారు. బ్రిటీష్ హయాంలో మత కలహాలతో ఇబ్బందిపడిన భరతమాతకు శాంతిని తిరిగి తీసుకువచ్చారన్నారు. హోంమంత్రిగా శాంతిభద్రతలను పరిరక్షించి అసలైన లౌకిక దేశాన్ని పునర్నిర్మించారన్నారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన పటేల్ 1950వ సంవత్సరం డిసెంబర్ 15న తుది శ్వాస విడిచారని. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని 2018 అక్టోబరు 31న ఆవిష్కరించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఏకత్వ చిహ్నము) అనిపిలుస్తున్నారని.గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో దీన్ని నిర్మించారు. 'సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ ఇంటిగ్రేషన్ ట్రస్ట్' ఈ స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును చేపట్టిందని.ఆయన జయంతిని దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరువుతారన్నారు.స్వాతంత్ర సమర యోధుడిగా,ఉపప్రధానిగా,హోం మంత్రిగా దేశానికి ఆయన ఎనలేని సేవ చేశారని స్వరూపరెడ్డి పేర్కొన్నారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీకై తరలి వెళ్లిన ఉద్యోగులు

**సిబ్బంది లేక వెలవెలా పోయిన గ్రామ సచివాలయాలు - అవసరాలు నిమిత్తం వచ్చి నిరాశగా వెను తిరిగిన ప్రజలు**

**సర్వర్లు మొరాయించటంతో పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి కలిగిన అవాంతరం**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 1**

సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు అందించేందుకు గ్రామ సచివాలయాల ఉద్యోగులు శుక్రవారం ఉదయం తరలి వెళ్లడంతో గ్రామ సచివాలయాలు సిబ్బంది లేక వెలవెలా పోయాయి. గత ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసేది. అయితే కూటమి ప్రభుత్వం వాలంటీర్లను కొనసాగించక పోవటంతో సామాజిక పెన్షన్ల పంపిణీ బాధ్యతను గ్రామ సచివాలయ సిబ్బందికి అప్పగించింది. ఆ మేరకు గత జూలై నుంచి గ్రామ సచివాలయాల సిబ్బంది సామాజిక పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా అక్టోబర్ 31 దీపావళి పర్వదినం సందర్భంగా బ్యాంకులో సెలవు కావడంతో నవంబర్ మాసానికి చెందిన పెన్షన్ల మొత్తాన్ని గ్రామ సచివాలయ సిబ్బంది అక్టోబర్ 30వ తేదీనే బ్యాంకుల ద్వారా డ్రా చేసుకుని తమ ఇళ్లలో భద్రపరచుకున్నారు. ఇక నవంబర్ ఒకటవ తేదీ శుక్రవారం వేకువ జామునుంచే గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు మొరాయించటంతో ఉదయం ఏడున్నర వరకు చురుకుగా సాగిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఆ తరువాత రెండు మూడు గంటల పాటు నిలిచిపోయింది. దీనితో పలువురు సామాజిక పెన్షన్ లబ్ధిదారులు గ్రామ సచివాలయాలకు వెళ్లి పెన్షన్ల పంపిణీలో జరిగిన ఆలస్యం గురించి అడిగి తెలుసుకుని తిరిగి ఇళ్లకు వెళ్లారు. ఉదయం 11గంటల నుంచి సర్వర్లు పనిచేయడంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగింది. గ్రామ సచివాలయాలలోని ఉద్యోగులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వెళ్లడంతోగ్రామ సచివాలయాలు సిబ్బంది లేక వెలవెల పోయాయి .వివిధ అవసరాల నిమిత్తం సచివాలయాలకు వెళ్లిన ప్రజలకు అక్కడ ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. అయితే గ్రామ సచివాలయాల్లో ఉన్న ఒకరిద్దరి సిబ్బంది ప్రజలకు సమాధానం చెప్పి పంపించారు.

## యువిఎస్ పోర్టల్‌తో గర్భవతులు,శిశువులకు మేలు




**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 1**

వైద్యశాఖ కేంద్ర ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల ప్రకారం అందరు గర్భిణీ స్త్రీలకు,శిశువులకు సంబంధించిన ప్రసవ,వ్యాధినిరోధిక టీకాల వివరములను,పిల్లల వ్యాధినిరోధిక టీకాలకు సంబంధించిన అన్ని వివరములు యువిఎస్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసి వివరములను నమోదు చేయవలెనని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్ తెలిపారు.గర్భిణీ స్త్రీల వివరములను అభ ఐ.డి.తో రిజిస్టర్ చేయవలెనన్నారు..శిశు,జననములను తల్లి యొక్క అభ ఐ.డి తో అనుసంధానము చేయవలెనని గర్భిణీ స్త్రీలకు ఇచ్చు యమ్.సి.పి. కార్డ్స్ నందు యు.విన్ రిఫరెన్స్ ఐ.డి.ని నమోదు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రకాశం,కృష్ణ జిల్లాల నందు యు.విన్ యాప్ ను పైలెట్ ప్రోజక్ట్ గ తీసుకొని 21.01.2023 న ప్రారంభించారు.తరువాత రాష్ట్రములో అన్ని జిల్లాలలో యు.విన్. పోర్టల్ యాప్‌ను ప్రవేశపెదాతామ్మన్నారు శుక్రవారం భారత ప్రధాన మంత్రి యు.విన్. పోర్టల్ యాప్‌ను దేశమంతా వినియోగించుకునేలా ప్రవేశపెట్టారు. యు.విన్. పోర్టల్ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం వాక్సిన్ కు అర్హులైన గర్భవతులు,శిశువులను వైద్యశాఖ పరంగా అర్హులైన గర్భవతులు యు.విన్. పోర్టల్ యాప్ నందు వారి వ్యాధి నిరోధిక టీకాల వివరములను నమోదు చేసుకొవాలని,.వారి నివాస ప్రాంతముకు దగ్గరలో వున్నా వ్యాధినిరోధిక టీకాల శిబిరముల వివరములను తెలుసుకొనవచ్చున్నారు.అదేవిధముగా వ్యాధి నిరోధిక టీకాలను వయస్సు వారీగా,టీకాల వ్యవధి టీకాలు వేయు స్థలమునకు సంబందించిన వివరములను యు.విన్. పోర్టల్ యాప్ ద్వారా దేశములోని ఏ ప్రాంతము నుండి ఆయన టీకాలు పొందవచ్చున్నారుఈ యాప్ వలన టీకాలు పొందని పిల్లల శతమును తగ్గించి నూరు శాతం పిల్లలు టీకాలు పొంధునట్లుగా చేయవచ్చుని వలసదారుల శిశువులు, గర్భవతులు దేశములోని ఏ ప్రాంతము నుండి అయినను టీకాలు పొందవచ్చున్నారు. టీకాలు వేసిన తరువాత లబ్దిదారులకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడినచో దేశములో ఎక్కడ నుండి అయినను యు.విన్. పోర్టల్ యాప్ ద్వారా వెంటనే చికిత్య పొందవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాహాధికారి తెలియచేయుజేశారు.జిల్లాలో పనిచేయుచున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరు వెంటనే మాతాశిశుసేవలకు సంబంధించిన వివరములను యు.విన్. పోర్టల్ యాప్ నందు నమోదు చేయవలసినదిగా అదేశించారు.

## అమరజీవి త్యాగం తెలుగు జాతి ఎప్పటికీ మర్చిపోదు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

అమరజీవి, త్యాగశీలి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి కోసం చేసిన ప్రాణత్యాగం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేదు. భాషా ప్రయోక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా యోధుడు పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగనిరతిని స్మరించుకుంటూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షను చేసి ప్రాణాలను త్యాగంచేసి తెలుగుజాతికోసం రాష్ట్ర సాధన చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తి యువతరం స్వీకరించి పట్టుదలతో తెలుగు జాతి ఐక్యత కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, ముప్పవరపు కిషోర్, కృష్ణ బలిజ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య,రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణమాల అయ్యన్న, సచివాలయం కన్వీనర్లు గళ్ళా వెంకటేశ్వర్లు,షేక్ రహీం, జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, ఉచ్చులూరు రవీంద్ర, షేక్ బికారి, గోగినేని రామాంజనేయులు, షేక్ అబ్దుల్ కలాం, శ్రీరామ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల అండ ఎఐ టియూసి జెండా



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 1**

కార్మిక హక్కుల సాధన కొసం,సమాన పనికి సమాన వేతనం అందాలంటు పోరాడిన ఎఐటియుసి జెండా కార్మిక లోకానికి అండ అని నియోజకవర్గ అధ్యక్షులు షేక్ పీరా అన్నారు,శుక్రవారం ఘనంగా ఏఐటీయూస 105వ ఆవిర్భావ దినోత్సవము వేడుకలు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ పీరా మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నేటివరకు దేశములోని అసంఘటిత కార్మికులు కోసమే నిరంతరము ఎనలేని పోరాటాలు నిర్వహించి అనేక కార్మిక చట్టాల్ని తెచ్చిన చరిత్ర ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఆ చట్టాలను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉన్నదని తెలిపారు. కష్టించి పనిచేసే కార్మికులందరు ఐకమత్యం ఉండి చట్టపరంగా మనకు రావలిసిన హక్కులకొసం పాటుపడాలన్నారు.గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ల పెంచారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యదర్శి షేక్ అన్వర్ భాష, పిచ్చిరెడ్డి, కోశాధికారి జానీ భాష, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ





**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 1**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు పొదిలిలో చురుగ్గా జరిగింది తెల్లవారుజామున 5 గంటల నుండే సచివాలయాల కు చెందిన సిబ్బంది తమ తమ పరిధిలోని పెన్షనర్ల ఇండ్లకు వెళ్లి పెన్షన్ల సొమ్మును అందజేశారు అయితే తర్వాత సర్వర్ సమస్య కారణంగా కొన్ని గంటల పాటు పెన్షన్ల పంపిణీ నిలిచిపోయింది తర్వాత సర్వ సమస్య తొలగిపోవడంతో సచివాలయాల సిబ్బంది పెన్షనర్ల ఇండ్లకు వెళ్లి పెన్షన్ల నగదును అందజేశారు ఆయా సిబ్బందికి తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా తమ సహాయ సహకారాలు అందజేశారు మొత్తానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పొదిలిలో పండుగ వాతావరణం లో జరిగింది పెన్షన్లు పొందిన లబ్ధిదారులు సచివాలయాల సిబ్బంది తమ ఇండ్ల వద్దకే వచ్చి పెన్షన్ నగదును అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు కాగా పొదిలి పట్టడంతో పాటు మండలం లోని గ్రామాల్లో కూడా పెన్షన్ల పంపిణీ చురుగ్గా సాగింది మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు పొదిలి మండలంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.

# ఉపాధి హామీతో ప్రతి పల్లెలో పండగ



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 1**

జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులు,ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి నాణ్యతతో పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డ్వామా,పంచాయతీ రాజ్,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజురైన 1140 కొత్త పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు,సైడ్ డ్రైన్స్ ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేసారు.ఈ పనులకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్,అధికారులను ఆదేశించారు. ఒంగోలు,దర్శి, ఎస్ఎన్ పాడు నియోజక వర్గాల పరిధిలోని మండలాల్లో చాలా వరకు పనులు ప్రారంభం కాలేదని, ప్రారంభం కాని పనులన్నీ వారం రోజుల్లో మొదలుపెట్టాలన్నారు. మండలాల వారీగా పనులకు సంబంధించి వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తీ చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్,ఎఈ లను ఆదేశించారు.ఇసుక సరఫరా కు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ముందుగానే తెలపాలన్నారు.జరిగిన పనులకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ ఎస్.ఈ బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూఎస్ శాఖల ఈ.ఈ లు, డి.ఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 1**

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా కన్వీనర్ ఇస్తర్ల శంకర్ అధ్యక్షతన శుక్రవారం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంబించారు.లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ కలెక్టర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలను,అభిమానులను ఎక్కువ మందిని హాజరు అయ్యేలాగా చెయ్యాలని ఈ సమావేశంలో తీర్మానం చెయ్యడం జరిగిందని,రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందని,జిల్లా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని జిల్లా కన్వీనర్ శంకర్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు విజేంద్ర బహుజన్ పాలడుగు జిల్లా న్యాయ సలహాదారులు బుద్ధ కోటి,కొండేపి నియోజకవర్గ భాద్యులు కనపర్తి శివరామ్,యర్రగొండపాలెం నియోజకవర్గ భాద్యులు హెప్సిభా రాణి తెళ్ళ, గుంతోటి విజయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి





**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 1**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి పాల్గొన్నారని ఎంపీడీఓ బి సుజాత తెలిపారు. మండలంలో ఇప్పటివరకు మొదటి రోజు 87.40 % శాతం పింఛన్ పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. మొత్తం 6157 పెన్షన్ లబ్ధిదారులకు కాను 5387 కి పంపినీ చేయటం జరిగింది అని, సాయంత్రము కూడా పోలం పనికి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేసి 97% పూర్తి చేయమని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు మండలంలోని పొన్నలూరు పైరెడ్డిపాలేం, రాజ్లోుపాడు కె అగ్రహారం కోటపాడు భోగణంపాడు రావులకొల్లు గ్రామాలలో పర్యటించి సచివాలయాలను పర్యవేక్షించడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ డా పి సుజాత, రవికుమార్, గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసి, గ్రామ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, నారాయణ, సుబ్రహ్మణ్యం, బేబీ, రవిచంద్ర, సచివాలయం సిబ్బంధి పాల్గోన్నారు.

## తహసీల్దార్‌లతో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షా



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోకరెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల తహాశీల్దార్‌లతో నియోజకవర్గంలో ని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రీ సర్వే, రెవెన్యూ గ్రామ సభలు, హౌసింగ్ లేఔట్స్, దీపం పథకం లబ్ది దారులు మండలాల వారీగా, నీటిసంఘాల ఓటర్ లిస్ట్ తయారీ, గిద్ద లూరు రైల్వే అండర్ పాస్ రూట్ గురించి, కొమరోలు మండలం లో ఎల క్ట్రికల్ సబ్ స్టేషన్లు ఏర్పాటుకు స్థల సేకరణ, తహసీల్దార్ ఆఫీసులలో పో స్టుల కాలీల వివరాలు, రేషన్ షాపులు గురించి సమావేశం లోచర్చించారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**పలమనేరు నవంబరు 01,(పెన్ పవర్)**

మున్సిపల్ పరిధిలోని గంటావూరులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దీపం -2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి కార్యక్రమాన్ని పలమనేరు శాసనసభ సభ్యులు అమరనాథ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత సిలిండర్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో భవాని,తహసీల్దార్ ఇన్బనాథన్,మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి లతో పాటు పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ మరియు పలమనేరు పట్టణ, మండల టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చిరస్మరనీయం

### చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య





**చీరాల, నవంబర్ 01,పెన్ పవర్**

అమరజీవి పొట్టి శ్రీరా ములు ప్రాణ త్యాగం చిరస్మర ణీయమని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతర ణదినోత్సవ సందర్భంగా, అమ రజీవి పొట్టి శ్రీరాములు విగ్రహా నికి,ఎమ్మెల్యే కొండయ్య ఘనం గా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, నవంబర్ 1 అ యిన నేడు, తెలుగు ప్రజలకు స్వరాష్ట్రం ఏర్పడిన రోజు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ఆమరణ నిరాహార దీక్ష చేసి, తన ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని, ప్రాత: భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనో ద్ధరణ అనే ఆశయాలకొరకు, జీవితాంతం కృషిచేసిన మహనీయుడని అన్నారు. నేడు తె లుగు ప్రజలు రెండు రాష్ట్రాలు గా విడిపోయినా, అమరజీవి ప్రాణత్యాగాన్ని, ఈ రోజును మాత్రం, తెలుగు ప్రజలు ఎవ రూ మర్చిపోలేరన్నారు. అంద రూ మన కోసం ప్రాణాలను అర్పించిన అమరజీవిని స్మరిం చుకుందామని పిలుపునిస్తూ, అందరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్ధ లూరి మాలకొండయ్యతో పా టు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రషీద్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజ వల్లి శ్రీనివాసరావు, సీనియర్ నేత ఉల్లిపాయల సుబ్బయ్య, తుపాకుల రఘునాథ్ బాబు, ఉమా వెంకటేష్, లావేటి శ్రీని వాస్ తేజ, తిరుపతి రాయు డు, రత్నబాబు, పూర్ణ, ఎంఆర్ ఎఫ్ రమేష్, చంద్ర, పద్మిని, మున్సిపల్ కౌన్సిలర్స్, బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ ల నాయకులు, కార్యకర్తలు అభి మానులు, పాల్గొన్నారు.

## అత్యంతఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు

**వేటపాలెం, నవంబర్ 01,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం లో, పురప్రముఖులు, పట్టభద్రుల సంఘం సభ్యులు, వాసవీ క్లబ్స్, వనితా వైష్ణవి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వే డుకలను ఘనంగా నిర్వహిం చారు. రాష్ట్ర ఏర్పాటుకు అసు వులు బాసిన, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, పూలమాలలు వేసి వారి త్యాగాన్ని కొనియాడారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర మెడికల్ విశ్రాంతి ఉద్యోగులసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సున్నా శివప్రసాద్ రావు, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక స్మృతి పరి రక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, బాపట్ల జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురా లు గాయత్రి, వాసవీ క్లబ్ అధ్య క్షులు శనగపల్లి మోహన కృష్ణ, కార్యదర్శి పేర్ల నాని, వేటపా లెం వైశ్య సంఘం అధ్యక్షులు చుండూరు శ్రీనివాస రావు, బడుగు బలహీన వర్గాల రాష్ట్ర అధ్యక్షులు కట్టా నతానియేలు, ఊటుకూరి శ్రీమన్నారాయణ తదితరులు ప్రసంగిస్తూ, అమ రజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని, రాష్ట్ర అవ తరణ దినోత్సవం, నవంబర్ ఒకటి గా రాష్ట్ర ప్రభుత్వము కూడా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గొడవర్తి గణేష్ బాబు, గుగ్గిలం శ్రీహరి, కరణం మురళీ కృష్ణ, బండారు శ్రీనివాసరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ నిరంజన్, సతీష్, రావి మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు, రా మలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మహిళ మాతల్లులకు ఇచ్చిన మాట నెరనేర్చిన చంద్రన్న




**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 1**

ఎన్నికల సమయంలో మహిళామాతల్లులకు ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్ల హామిని చంద్రన్న ప్రభుత్వం నెరవేర్చిందని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.శుక్రవారం స్ధానిక చైతన్యనగర్ లో నిర్వహించిన ఉచిత వంటగ్యాస్ పంపిణిపథకంలో కార్యక్రమంలో ఆయన పాల్గోని ప్రసంగించారు.గత ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని,సంక్షేమ సారధి చంద్రన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తుందని అన్నారు.నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని, ప్రతి పధకం పేద ప్రజల అభివృద్ధికోసం రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు.ఇంటిని తీర్చిదిద్దే మహిళామాతల్లుల పేరిట సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లను ఇచ్చే బృహత్తర కార్యక్రమానికి చంద్రన్న ప్రభుత్వం దీపావళి పండుగ సందర్భంగా అమలు చేయడం అభినందనీయమని అన్నారు.అలాగే రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులయిన చెక్కర,కందిపప్పు,జోన్నలను పంపిణిచేస్తుందని ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నూతన పద్దతులను అమలు చేస్తుందని,ప్రజలు చంద్రన్న పథకాలను స్వాగతిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న అన్నింటిని అధికమిస్తు పేద ప్రజలకు అందాల్సిన పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు,పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలి,తెలుగుదేశం సీనియర్ కాపునాయకులు తోటా మహేష్ నాయుడు, కొత్త మాసుసుబ్రమణ్యం, వేగినాటిశ్రీనివాస్ ,కామేపల్లివెంకటేశ్వర్లు, మెడబలిమి అచ్యుతరావు, మహిళ నాయకురాలు రమణమ్మ,యంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటితహశీల్దార్ నలగాటి మల్లికార్జుననాయుడు,డిటి భ్రమరాంభిక, పంచాయితికార్యదర్శి ఈదుల రాజశేఖరరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.




## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహ రావు



**పెన్ పవర్ పామూరు నవంబర్ 1**

పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీ నందు శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు అధికారులతో కలిసి పెన్షన్ ను అందిస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు . ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ పై హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఇరి కోటి రెడ్డి, అమీర్జాన్, మండ్ల రమణయ్య, గుత్తి మహేష్, వెంకటేశ్వర్లు, లబ్ధిదారులు, టిడిపి నాయకులు,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దారకానిపాడు పాఠశాలను సందర్శించిన ఎంఇఓ గోవర్ధన్



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 01:**

మండలంలోని దారకానిపాడు గ్రామంలోని ఎం.పీ.యూ.పీ పాఠశాలను మండల విద్యా అధికారి ఎం.గోవర్ధన్ శుక్రవారం ఆకస్మిక సందర్శన చేశారు. ఈ సంధర్భంగా ఎంఇఓ గోవర్ధన్ పాఠశాలలోని పలు రికార్డులను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఏడవ తరగతి విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం లను పరిశీలించారు. విద్యార్థులు రెస్పాన్స్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఐ.ఎఫ్.పీ ల ద్వారా భోధన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు ఐ.జ్యోతి ఎంఇఓ కు తెలియ జేశారు. తప్పనిసరిగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించి, మిడ్ డే మీల్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు



**చీరాల, నవంబర్ 01, పెన్ పవర్**

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీ యమని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నా రు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా, చీరాల మున్సిపల్ కార్యాలయ ఆవర ణలో, పొట్టి శ్రీరాములు చిత్రప టానికి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, అనంతరం కామధేను కాంప్లెక్స్ వద్ద ఉన్న, పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి, పూలమాల వేసినివాళులర్పించారు.ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తో పాటు, మున్సిపల్ కమిషన ర్ రషీద్, వైస్ చైర్మన్లు, కౌన్సిల ర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డు ల ఇన్చార్జిలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన చంద్రబాబు

### ఎమ్మెల్యే ఇంటూరి, ఎమ్మెల్సీ కంచర్ల మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

మహిళలకు ఇచ్చిన మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు అన్నారు. పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు శుక్రవారం సాయంత్రం దీపం 2.0 మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని, మహిళా సోదరులు సంతోషంగా ఉండాలని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి లబ్ధిదారులుగా వైట్ రేషన్ కార్డు గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మేనిఫెస్టోలో ప్రకటించినట్లు గా అన్నా క్యాంటీన్లు మెగా డీఎస్సీ అవ్వతాతలకు పెన్షన్లు, వికలాంగులకు 6000 పెన్షన్లు శాశ్వత వికలాంగులకు 15 వేల రూపాయల పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రానికి అత్యధిక నిధులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఏడుపదుల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. కందుకూరు నియోజకవర్గం లో 76,862 బిపిఎల్



కార్డులను ఉండటం జరిగిందని, ఈ బిపిఎల్ కార్డులు కలిగిన లబ్ధిదారులు అందరకు ఈ పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఆ మేరకు నేడు ఎన్నికల హామీని నెరవేర్చరని తెలిపారు.

**నాడు మాట ఇచ్చారు... నేడు నెరవేర్చారు...!**

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి పండుగనాడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి ప్రతి ఇంట వెలుగులు నింపారని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఒకప్పుడు మహిళలు పురుషులపై ఆధారపడే వాళ్ళని, అలాంటిది డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో తమకాళ్ల పై నిలబడి పురుషులపై ఆధారపడకుండా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దక్కిందన్నారు. రాష్ట్రంలో మహిళా తల్లులు కట్టెల పొయ్యి పై వంటలు వండేవారని, పోయి నుంచి వచ్చే పొగతో మహిళా తల్లులు అనారోగ్య పాలవుతున్నారని గ్రహించిన నారా చంద్రబాబునాయుడు మహిళా తల్లుల





కోసం దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చారన్నారు. గత వైసిపి పాలనలో గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచారని ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్యాస్ ధరలు పెరగడంతో విధిలేక మహిళలు మళ్లీ కట్టెల పొయ్యే వాడారని, అది గమనించిన నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో ఉచిత గ్యాస్ సిలిండర్ ను ప్రవేశపెట్టారన్నారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీని నేడు ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయడం మహిళలకు ఓ వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం 6వ వార్డులోని మక్కా మసీద్ దగ్గర లబ్ధిదారుడు షేక్ తాహిరా





బేగం ఇంటి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ నిర్వహకులు చెరుకూరి వంశీకృష్ణ, నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, కందుకూరు మండలం తహసిల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో రతన్ జ్యోతి, ఇతర అధికారులు టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు, అనుబంధాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ఈవోగా పి. కార్తీక్ బాధ్యతల స్వీకరణ





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 1**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ నూతన ఈవోగా పి. కార్తీక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచే స్తున్న పి.కృష్ణవేణి సింగరాయకొండకు బదిలీపై వెళ్లారు. ప్రకాశం జిల్లా గుంటిగంగ ఈవోగా పనిచేస్తున్న పి. కార్తీక్ బదిలీపై ఇక్కడికి విచ్చేశారు. ఆలయ అర్చకులు నూతన ఈఓకి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం, వేద ఆశీర్వచనం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో కార్తీక్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అమ్మవారికి జరిగే కైంకర్యాలన్ని వైభవంగా జరిపిస్తానని తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

**లింగసముద్రం పెన్ పవర్, నవంబర్ 1**

ఎరువులు విత్తనాలు పురుగుమందుల షాపులపై కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె స్టాక్ రిజిస్టర్లు బిల్లు పుస్తకాలు తనిఖీలు చేసి విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు బిల్లులు ఇవ్వాలని సూచించారు విత్తన లైసెన్స్ లేకుండా సరియైన పత్రాలు లేకుండా డీలర్లు విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ తదితరులున్నారు.



## అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగామాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**చీరాల, నవంబర్ 01,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మా జీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలను, అత్యంత ఘనంగా,అంగరంగ వైభవంగా నిర్వహించారు. బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, సీని యర్ నేత కావడంతో, అటు తె లంగాణ రాష్ట్రం లోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ,చీరా ల సెయింట్ ఆన్స్ విద్యా సంస్థ లలోనూ, భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి, ఘనంగా వేడుకలను నిర్వహించారు. వేలాది మందికి విద్యను అం దించేందుకు, విద్యాభివృద్ధికి, మాజీ మంత్రి వనమా వెంకటే శ్వరరావు చేసిన కృషి చిరస్మర ణీయమని, పలువురు ప్రము ఖులు ఆయనను విద్యాదాత గా ప్రశంసించారు. ఆయన కృ షి వలననే చీరాల సెయింట్ ఆ న్స్ విద్యాసంస్థల నుండి, వేలా ది మంది ఇంజనీర్లు,ఫార్మసీలు, పీజీలు, డాక్టరేట్లు దేశవ్యాప్తం గా ఉన్నత స్థాయిలో ఉన్నార ని, చీరాల పేరు ప్రఖ్యాతలను ప్రపంచ స్థాయిలో చాటారని, గుర్తు చేశారు. ఆయా ప్రాంతా లలో ఘనంగా జరిగిన జన్మది న వేడుకలలో, సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల సెక్రటరీ వనమా రామకృష్ణారావు,కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ కె.జగదీష్ బాబు, కళాశాల ప్రతినిధులు, అధ్యా పకులు, తెలంగాణ రాష్ట్రం, పాత పాల్వంచ సీనియర్ నా యకులు కొత్వాల సత్యనారా యణ,ఏనుగుల శ్రీను, ముత్యాల రమణమూర్తి, గంగులచంద్ర శేఖర్, కె.చంద్రం, హబీబ్, నాగ బాబు,బిఆర్ఎస్ ముఖ్య నా యకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ...ఒకరు మృతి

### మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 1**

రెండు బైకులు ఢీ కొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయపడ్డారు. కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల గ్రామ సమీపంలో శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెలిగండ్ల మండలం నాగులవరం గ్రామానికి చెందిన ఎస్.కె మస్తాన్ (22) దర్శి నుండి సొంత గ్రామమైన నాగులవరం వెళు తున్నాడు. అదే సమయంలో చీమకుర్తి కి చెందిన బ్రహ్మం మరో బైక్ పై కనిగిరి నుండి పొదిలి వైపు వెళ్తున్నాడు. చిన్నారికట్ల గ్రామం సమీపంలో రెండు బైకులు వేగంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఎస్.కె మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బైక్ పై ఉన్న బ్రహ్మం తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు108 కి సమాచారం ఇవ్వడంతో బ్రహ్మం నీ అంబులెన్స్ లో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్తితి విషమంగా ఉండడంతో ఒంగోలు తరలించినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాజ్ కుమార్ తెలిపారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**కావలి :పెన్ పవర్ నవంబర్ 1**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల కార్యక్రమాన్ని ఆర్డీవో వంశీకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్యాస్ సిలిండర్ల వాహనాలకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సిలిండర్ అందజేసి, గ్యాస్ స్టవ్ వెలిగించి టీ పెట్టి ఎమ్మెల్యే అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎక్కువ మెజార్టీ ఇచ్చిన ఈ ఊరు సాధక బాధలు, సమస్యలు తెలుసుకోవడానికి ఈ గ్రామంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. దీపావళి సందర్భంగా దీపం 2.0 కింద ఉచిత గ్యాస్ ఇవ్వడం మహిళల పట్ల చంద్రబాబుకు ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టటానికి చంద్రబాబు ఒకవైపు నిరంతరం కృషి చేస్తూ, మరోవైపు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నారని అన్నారు. కట్టెల పొయ్యి మీద వండుకొని అనారోగ్యం పాలవకూడదని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కావలి నియోజకవర్గం లో మొత్తం 1,00,748 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. లబ్ధిదారులకు నవంబర్ నుండి మార్చి లోపు ఒక సిలిండర్, ఏప్రిల్ నుండి జులైలోపు రెండవ సిలిండర్, ఆగస్టు నుండి నంబర్ వరకు మూడో సిలిండర్ లను ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలియజేశారు. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం లబ్ధిదారులు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, స్మశానానికి, పొలానికి దారులు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపెంట రోడ్డును త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రామాయపట్నం పోర్టుతో యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ తో మత్స్యకార యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. చంద్రబాబు పాలన రామ రాజ్యంను తలపిస్తుందని, వర్షాలతో చెరువులు జలకళన సంతరించుకున్నాయని అన్నారు. చిట్టచివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత నేను తీసుకుంటానని నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చు అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఎలాంటి దరఖాస్తులు చేసుకోనవసరం లేదని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సలహాలు ఫిర్యాదులు చేయవలసినట్లయితే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయ వచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఆర్డీవో వంశీకృష్ణ, కావలి ఎంపిడిఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఏపిఎం కృష్ణారావు, ఏఎస్వో రవి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరుచుకోవాలి

### మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 1**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగపరచుకోవాలని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి కోరారు శుక్రవారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం-2 పథకాన్ని తహసిల్దార్ కృష్ణారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా అందజేస్తుందన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పేదలకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు ఈ సందర్భంగా ఇరువురు లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను తహసిల్దార్ కృష్ణారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ షాహిదా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మండల దేశం పార్టీ కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముళ్ళ కుద్దూస్, సీనియర్ తెలుగుదేశం నాయకులు వై వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎస్ ఎం భాష, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్, పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### టిటిడి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తిని కలిసిన

## బాపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1**

టిటిడి బోర్డు సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని ఎంపిక చేయడం శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు పమిడి భాస్కరరావు అన్నారు బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మద్దాల ముసలయ్యతో కలిసి టీటీడీ బోర్డు సభ్యునిగా ఎన్నికైన జంగా కృష్ణమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుశాల్వా కప్పి ఘనంగా సత్కరించారు బీసీ సామాజిక వర్గంలో ఎంతో అనుభవం కలిగిన జంగా కృష్ణమూర్తికి టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి సేవలో తరిస్తూ ఉన్నత స్థాయి పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించినట్లు వారు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఉక్కు మనుషులు వజ్ర సంకల్పులు ఇందిర, పటేల్

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 01**

గరీబీ హటావో అనే నినాదంతో దేశం నుండి పేదరికాన్ని పారుద్రోలాలని పేదలను రక్షించాలని సంకల్పించిన మహా నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి అని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ అన్నారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 40 వ వర్ధంతి, స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ తొలి హోంశాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలు నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాజ్ సిరాజ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ మాట్లాడుతూ భారతదేశంలో సుపరిపాలన అందించిన ప్రధానులలో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రథమరాలని వేనోళ్ల కొరియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ నాటి ఇందిరమ్మ పాలనకు నేటి మోడీ పాలనకు ప్రధానమైన వ్యత్యాసం ఇందిరమ్మ పేదరికం నిర్మూలించాలనుకుంటే మోడీ పేదలను నిర్మూలించాలని భావించి ఆచరణాత్మకం చేస్తున్నారని అన్నారు. కొద్దిమంది కోటీశ్వరుల చేతుల్లో ఉన్న బ్యాంకులను జాతీయ చేసి పేదల జీవితాలలో అభివృద్ధికి ఇందిరమ్మ బీజం వేశారని నేడు నరేంద్ర మోడీ జాతీయ బ్యాంకులను తిరిగి ప్రైవేట్ పరం చేస్తూ బ్యాంకుల సేవలు పేదలకు చేరకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ చూపించిన సత్యం అహింస సత్యాగ్రహం అనే సిద్ధాంతాల బాటలో ఇందిరమ్మ నడుస్తూ రెండు కూటములుగా చీలి ప్రపంచంలో యుద్ధ



వాతావరణం సృష్టిస్తున్న అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా అలీన ఉద్యమ దేశాలను ఏకం చేసి తాను అధ్యక్షురాలుగా ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. వందల సంఖ్యలో ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ప్రజలతో భారత దేశ ఉక్కుమనిషి అనిపించుకున్న స్వాతంత్ర సమరయోధుడు మహా నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఇరువురు ఉక్కు సంకల్పం కలిగిన నేతల కార్యక్రమాన్ని ఒకేరోజు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ పటేల్ గార్లు దేశం కోసం చేసిన సేవలను నాయకులు వేనోళ్ళ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొలుత ఇందిరా గాంధీ, వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు గోవిందు శంకర్ శ్రీనివాస్, హాజీ షేక్ సలాం, సుంకర హరిబాబు, ఎడ్లూరి హనుమయ్య షేక్ బాజీ, సాగి నరసింహారావు తాళ్లూరి నాగేశ్వరరావు లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హాజీ షేక్ సలాం, కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాజ్ సిరాజ్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ,బి.సి విభాగం నాయకులు కోవూరు రాజా, పెదలెంక వెంకటేశ్వర్లు యడ్లపాడు మండల కాంగ్రెస్ నాయకులు సాగి నరసింహారావు షేక్ బాజీ, ఎడ్లూరి హనుమయ్య, తాళ్లూరి నాగేశ్వరరావు, కారుచోల స్వప్న కుమార్, భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా నాదెండ్ల మండల కాంగ్రెస్ నాయకులు షేక్ దాదాసాహెబ్, షేక్ మస్తాన్ వలి, న్యాయ వాదులు ఎప్పాల అంజిరెడ్డి,పోతుల శ్రీనివాసరావు, నాగండ్ల భరత్ కుమార్, సీనియర్ నాయకులు సుంకర హరిబాబు, మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు, మంగళగిరి శ్రీనివాసరావు, రామకృష్ణ, రాజేష్ మహమ్మద్ రఫీ కేతావతు సాంబశివ నాయక్, కె.రవి నాయక్, షేక్ వలి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులు గోడ దూకి పరార్...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 01:**

యడ్లపాడు మండల పరిది లోని వంకాయలపాడు పంచాయితీ పరిధిలో ఉన్న బోయపాలెం వద్దగల అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి మళ్ళీ 7గురు విద్యార్థులు గురువారం అర్ధరాత్రి దాటాక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ వ్యవహర శైలి తో విసిగి వేసారి గోడ దూకి పారిపోయారు. ఈ సారి వీరు పారిపోతూ తల్లితండ్రులకు సమాచార మిచ్చారు. శుక్రవారం ఉదయం తల్లితండ్రులందరూ వచ్చేవరకు వేచివుండి వారితో పాటు నలుగురు విద్యార్థులు పాఠశాలకు తిరిగి రాగా మిగతా ముగ్గురు విద్యార్థులు కోసం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు చుట్టుపక్కల వెతకడం ప్రారంభించారు.ఇదిలా వుండగా విద్యార్థులు పరారయిన సంఘటనపై విచారించగా ప్రిన్సిపాల్, తల్లితండ్రుల సమాధానములు వేర్వేరు గా వినిపించాయి.దీనిపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం







**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 1**

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం కింద ప్రతిఏట మూడు సిలిండర్లను ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,పేదింటి మహిళల ముఖంలో చిరునవ్వు చూడాలని అదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ఒంగోలు సంతపేటలోని గ్యాస్ కంపెనీ వద్ద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత సిలిండర్ లను మంత్రి డోల తో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్,కలెక్టర్ తమీమ్ అన్సారియా,మేయర్ గంగాడ సుజాత జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి నాయకులు యోగయ్య యాదవ్ మహిళలకు సిలిండర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలో ముందుకు సాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మహిళల శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.దీపం పథకం కింద రాష్ట్రంలో కోటి 43 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని,దీని కోసం సబ్సిడీ కింద ప్రకాశం జిల్లాలో మహిళలకు రూ.41 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లో రాయితీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాలో జమవుతుందని, ఉచిత గ్యాస్ సిలిండర్లపై వైసిపి దుష్ప్రచారం సిగ్గుచేటన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం మహిళలకు అనేక మాయ మాటలు చెప్పి కుమిలిపోయేలా చేశారని, మహిళల కన్నీరే వైసిపి ఓటమికి కారణముల కారణమైందని,అన్నారు ప్రతి ఇంటిలో మహిళా సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం బాగుంటుందని,రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళ సంతోషంగా ఉండాలన్నదే సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని అన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటం కూటమి ప్రభుత్వనికె దక్కుతుందన్నారు.

# రోడ్ల మరమత్తులకు కూటమి ప్రభుత్వం సంసిద్ధం...

## నాడు రోడ్ల దుస్థితిపై జనసేన పోరాటం

## నేడు రాష్ట్ర ప్రగతికి నిలువుటద్దంగా మారనున్న రోడ్లు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 01:**

రాష్ట్రంలో గోతులతో ప్రమాదభరితంగా మారిన రోడ్లను యద్దప్రాతిపదికన మరమత్తులు చేయటానికి కూట మి ప్రభుత్వం సంసిద్ధమవడం హర్షించదగ్గ విషయమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి నిలువుటద్దంగా ఉండే రోడ్లు గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గోతుల మయంగా మారాయని, గతుకుల రోడ్లతో నిత్యం అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వెల్లడించారు. ఇక గ్రామీణ రహదారుల పరిస్థితి అస్తవ్యస్థంగా తయారయ్యాయని, నిత్యం రద్దీగా ఉండే రోడ్లు గుంతలమయంగా మారి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో దారుణంగా మారిన రోడ్ల రూపురేఖలు మార్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ఇందుకు రూ.826 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై నాడు జనసేన పోరాటం...

నాగరికతకు చిరునామాగా రహదారులను అభివర్ణిస్తారు. అయితే ఏపీలో నాటి వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని గాలికొదిలేసి, కొత్తగా రోడ్లు నిర్మించకపోగా, నిర్మించిన వాటి మరమ్మతులు కూడా చేపట్టక పోవడంతో చాలా రోడ్లు నామరూపాలు లేకుండా పోయాయని బాలాజి గుర్తు చేశారు. ఈ క్రమంలోనే నాడు రాష్ట్ర వ్యాప్తంగా పాడైపోయిన రహదారుల మరమ్మతులపై వైసీపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ఇదే విషయంపై



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రమదానంలో పాల్గొన్నారని, రోడ్ల దుస్థితిపై డిజిటల్ క్యాంపెన్ కూడా నిర్వహించారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా గోతుల రోడ్లపై దృష్టి సారించారని, త్వరలోనే రాష్ట్రంలో గోతులు లేని రోడ్లు దర్శన మిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందన్నారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేతలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 01**

సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా గత 4 నెలల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా రికార్డు స్థాయిలో రెండు రోజులలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయించి పేద ప్రజల మన్ననలను అందుకుంటున్న కూటమి ప్రభుత్వ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది. పట్టణంలోని 8 వ వార్డులో పూర్తిగా మంచానికే పరిమితమైన సంఘాల విజయలక్ష్మి కి 15,000 రూపాయల పెన్షన్ ను పార్టీ నేతలు అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్. ఎస్ . సుభాని,పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దూమాల రవి, వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, వార్డు అధ్యక్షులు గోపిదేసి గంగాధర్, మురకొండ మల్లిబాబు, అజహర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించిన ఎంపీడీవో మస్తాన్ వలి

**కొమరోలు మండలంలోని తాటిచెర్ల దద్దవాడ గుండ్రెడ్డిపల్లి రాజుపాలెం తదితర గ్రామాలలో పర్యవేక్షించిన ఎంపీడీవో**

**కొమరోలు మండలంలో మొత్తం 5596 మంది లబ్ధిదారులు**

**2,42,80,000 రూపాయలు పంపిణీ -ఉదయం ఏడున్నర గంటలకు 42.48% పెన్షన్ల పంపిణీ**

**సర్వర్లు మొరాయించటంతో పెన్షన్ల పంపిణీకి కలిగిన కొంత అవరోధం**

**తాటిచెర్లలో మంచానికి పరిమితమై ఉన్న రోగికి 15,000 పెన్షన్ అందజేసిన ఎంపీడీవో మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 1**

కొమరోలు మండలంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పర్యవేక్షించారు. మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఉదయం నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఆ మేరకు ఎంపీడీవో మస్తాన వలి తాటిచెర్ల ,దద్దవాడ, గుండ్రెడ్డి పల్లె, రాజుపాలెం తదితర గ్రామాలలో పర్యటించి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించారు. తాటిచెర్లలో మంచానికి పరిమితమై ఉన్న రోగికి 15వేల రూపాయల పెన్షన్ ను ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ స్వయంగా పంపిణీ చేశారు .ఆ మేరకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు .అనంతరం ఎంపీడీవో గ్రామాలలోని సమస్యలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు ను అడిగి తెలుసుకుని , పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఆరోగ్యం తదితర సమస్యలపై ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం కొమరోలు లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ, కొమరోలు మండలంలో మొత్తం 5,596 మంది సామాజిక పెన్షన్ల లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ పెన్షన్ పంపిణీ చేయుటకు ప్రభుత్వం రెండు కోట్ల 42 లక్షల 80 వేల రూపాయలను మంజూరు చేసిందని తెలిపారు .సదురు మొత్తాన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది వారికి కేటాయించిన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు బ్యాంకుల ద్వారా గురువారం దీపావళి పండుగ సందర్భంగా బ్యాంకులకు సెలవు కావడంతో బుధవారమే నగదు డ్రా చేసుకొని భద్రపరచుకున్నారని, తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి గ్రామ సచివాలయాల సిబ్బంది వారి కేటాయించిన గ్రామాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన చెప్పారు. అయితే ఉదయం 7:30 వరకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిరాటంక సాగిందని ఆ మేరకు కొమరోలు మండలంలో 42.48 శాతం పెన్షన్ పంపిణీ జరిగిందని, ఆ తరువాత సర్వర్లు మొరాయించటంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కొంత అవరోధం కలిగిందని ఆయన చెప్పారు. మధ్యాహ్న 11 గంటల నుంచి సర్వర్ లు తిరిగి పనిచేయడం ప్రారంభం కావడంతో పెన్షన్లకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తిరిగి ప్రారంభమై నిరాటంకంగా సాగిందని ఆయన తెలిపారు.



# ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేదలకు కొండంత ఆశ్రయంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1:**

కారంచేడు మండలం అంబేద్కర్ కాలనీలోని లబ్ధిదారులకు పింఛన్ నగదును శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. పేద, నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. సమాజంలో నిరాదరణకు గురైన నిరుపేదలకు భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ప్రతినెల పింఛన్ అందిస్తుందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నెల ప్రారంభం రోజునే పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు. జిల్లాలో 2,29,635 మంది లబ్ధిదారులకు రూ.95.61 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. లబ్ధిదారులు పింఛన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మండల ప్రత్యేక అధికారి సామ్సన్, తాసిల్దార్ జి అనిత, ఎంపీడీవో గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘన నివాళులు అందుకున్న అమరజీవి



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 01:**

భాషా ప్రయోక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా యోధుడు పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగనిరతిని స్మరించుకుంటూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గుడ్లూరులో ప్రముఖులు అమరజీవి పొట్టి శ్రీరాములు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటరులో ఉన్న అమరజీవి విగ్రహానికి తహశీల్దార్ స్వర్ణ, సీఐ మంగారావులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి త్యాగం తెలుగుజాతి ఎప్పటికీ మరచిపోదని, పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షను చేసి ప్రాణాలను త్యాగంచేసి తెలుగుజాతికోసం, రాష్ట్ర సాధన చేశారని, ఆయన నిస్వార్థ త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని అమరజీవిని కొనియాడారు. ఆయన స్ఫూర్తి యువతరం స్వీకరించి పట్టుదలతో తెలుగు జాతి ఐక్యత కోసం ముందుకు సాగాలని వారు అన్నారు. అనంతరం మిఠాయిలు, అల్పాహారం పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు యిన్నమూరి ప్రమీల సుధాకర్, జనసేన కార్యకర్తలు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే





**కావలి, పెన్ పవర్ నవంబర్ 1**

తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలి, తెలుగు వారంతా ఒక రాష్ట్రం కింద ఉండాలని తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పడిన నాటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ట్రంకు రోడ్డులో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి పొట్టి శ్రీరాములని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని, తెలుగు వారంతా ఒకచోట ఉండాలని పొట్టి శ్రీరాములు కృషి చేశారని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నాటి ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపటం జరిగిందని తెలిపారు. జరిగిన పరిణామాల్లో తెలంగాణ, ఆంధ్ర విడిపోయిన తరువాత జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం గా నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ చరిత్రలో భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 56 రోజులపాటు ఆమరణ దీక్ష చేపట్టి అమరుడైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన దహన సంస్కారాలకు సైతం ఎవరూ ముందుకు రాని సమయంలో సాధు సుబ్రహ్మణ్యం, ఘంటసాల వెంకటేశ్వర్లు పిలుపుతో లక్షలాదిమంది జనం మద్రాసు కు విచ్చేసి అంతిమ సంస్కారాల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను పుణికి పుచ్చుకొని తెలుగు వారు తలెత్తుకునే విధంగా తెలుగు భాషను రెండవ ప్రాధాన్యత భాషగా నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి విలువను ఎన్టీఆర్ పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, అర్షియా బేగం, కోట రమేష్, తటవర్తి వాసు, ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చిత్త శుద్ధితో రాష్ట్ర ప్రభుత్వ పాలన







**చీరాల, నవంబర్ 01,పెన్ పవర్**

ప్రజాసంక్షేమమే లక్ష్యం గా, జవాబుదారీతనం, చిత్తశు ద్ధితో, రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల ఎమ్మె ల్యే కొండయ్య లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా, చేపట్టిన దీపం-2పథకాన్ని, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొం డయ్యతో కలిసి,చీరాల మండ లం ఈపురుపాలెం గ్రామంలో, శుక్రవారం లాంఛనంగా ప్రారం భించారు.అనంతరం సంవత్స రానికి ఉచితంగా ఇవ్వనున్న మూడు సిలిండర్లను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ప్రజ లకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథ కాలహామీలను,ప్రభుత్వంసమ ర్థవంతంగా అమలు చేస్తుంద ని, జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి సంవత్సరం మూడు సిలిండర్ల ను, లబ్ధిదారులకు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. మూడు నెలలకు ఒకటి చొప్పు న, ఉచితంగా ఇచ్చే సిలిండర్ ఖరీదురూ.820లు కాగా, ఏడా దికి రూ.2,475లు చొప్పున ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రేషన్ కార్డ్ దారులందరికి, ఆధార్ కార్డు అనుసంధానం చేసి,అమలు చేస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో 3.53 లక్షల కుటుంబాలు, లబ్ధి పొందుతు న్నాయన్నారు. దీపం-2 పథకం కింద, ప్రతి సంవత్సరానికి రూ.87 కోట్లు ఖర్చు అవుతుంద న్నారు. రానున్న ఐదేళ్లలో ఉచిత సిలిండర్ల పథకానికి, జిల్లాలోని లబ్ధిదారుల కొరకు, రూ.437 కోట్ల నిధులను ఖర్చు చేస్తుందన్నారు.ఇలా రాష్ట్రంలో ని ఆయా కుటుంబాలందరి కొ రకు,రూ.13వేల కోట్లు నిధులు ఈ పథకానికి ఖర్చు చేయడం, అభినందనీయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచే స్తూ, ముందుకు సాగుతుంద న్నారు. ఇది మంచి ప్రభుత్వం గా, ప్రజలలో ప్రత్యేక గుర్తింపు పొందినట్లు, జిల్లా కలెక్టర్ వెంక ట మురళి చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే, పింఛన్ నగదు మూడు నుంచి, రూ.నా లుగు వేల వరకు పెంచినట్లు వివరించారు. ఉదయం 6 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, పింఛన్ నగదు ఇవ్వడం అభినందనీయమన్నారు. రహ దారులలో గుంతలు పూడ్చడా నికి, మొదటి విడతగా జిల్లాకు రూ.15 కోట్లు నిధులను ప్రభు త్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రాల్లోని రహదారులలో గుంతలు పూడ్చి, ప్రజలు సుర క్షితంగా, క్షేమంగా ప్రయాణించే లా, రహదారులకు మరమ్మతు పనులను చేపట్టనుందన్నారు. ప్రజలకు మేలు చేయడమే ల క్ష్యంతో పాలన సాగిస్తుందన్నా రు. మహిళలు పడుతున్న ఇ బ్బందులను గుర్తించి, దీపం-2 పథకాన్ని, రాష్ట్ర ప్రభుత్వం అ మలులోకి తెచ్చిందని, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొం డయ్య అన్నారు. ప్రజలకు ఇ చ్చిన మాటను నిలబెట్టుకోవ డానికి, సూపర్ సిక్స్ పథకాల ను, తక్షణమే అమలులోకి తె చ్చిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగి స్తుందని, ప్రతి సమస్య పరిష్క రించే దిశగా ప్రయాణం సాగి స్తుందన్నారు.ఎన్డీఏ పాలనలో, రాబోయే రోజులన్ని సుభిక్షంగా ఉంటాయని, మరింత మంచి జరుగుతుందన్నారు. ప్రజలకు మేలు చేయడానికి, ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా, ముందుకు వెళ్తుందన్నారు. ఎన్నికల ముం దు ఈపూరుపాలెం రహదారి అధ్వానంగా ఉండగా, అధికా రంలోకిరాగానే,రహదారి నిర్మిం చిన విషయాన్ని ఆయన ప్రస్తా వించారు.గుంతల రహదారుల తో, ప్రమాదాలు జరగడం, ప్రజ లు ప్రాణాలు కోల్పోతున్న విష యాలను, ప్రభుత్వం గుర్తించిం దన్నారు. తక్షణమే రహదారు ల మరమ్మత్తులకు, ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈపూ రుపాలెం గ్రామంలో,ఒక ఇంట్లో మూడు కుటుంబాలు, జీవనం సాగిస్తూ, ఇబ్బందులు పడుతు న్నట్లు తెలిపారు. వారందరికీ ఇంటిస్థలాలు మంజూరు చేసే లా, చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరా రు.అనంతరం ఎనిమిది మంది కి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహా య నిధి నుంచి, మంజూరైన రూ.6.37 లక్షల నగదును, చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. పేద కుటుం బాల సంక్షేమమే లక్ష్యంగా, ప్రభుత్వం పాలన జిల్లా పౌరస రఫరాల అధికారి విలియమ్స్ అన్నారు.పేద మహిళల ఇబ్బం దులను,శాశ్వతంగా పరిష్కరిం చడానికి, సంవత్సరానికి మూ డు సిలిండర్లు, ఉచితంగా ఇ వ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. హామీ ఇచ్చిన వెంటనే పథకాన్ని, అమలులో కి తీసుకురావడం సంతోషదా యకం అన్నారు. నిత్యావసర సరుకుల పంపిణీలోనూ, ప్రభు త్వం పారదర్శకతతో వ్యవహ రిస్తుందన్నారు. లబ్ధిదారులం తా సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. కార్యక్రమం లో చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, తహసిల్దార్ గోపి కృష్ణ, ఎంపీడీవో శివ సుబ్రహ్మ ణ్యం, కూటమి నాయకులు ఉమామహేశ్వరరావు, డాక్టర్ సజ్జా హేమలత, చంద్రమౌళి, శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరం హైస్కూల్లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు గురుస్వామి ఉపాధ్యాయులు.**

**పొట్టి శ్రీరాములు త్యాగం, రాష్ట్రానికి చేసిన సేవలు మరువరానివి.**

**ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మానవతావాది పొట్టి శ్రీరాములు.**





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 1**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షత వహించి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి ,త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆయన వ్యక్తిత్వాన్ని ఆయనలో ఉన్న పోరాటపటిమను గుర్తించిన ప్రభుత్వం ఆయన పేరు పై నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను తెలుసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అమరజీవి పొట్టి శ్రీరాములు భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటంపై పూల వర్షం కురిపించి ఘన నివాళులర్పించి జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ, చంద్రమోహన్ , కోటేశ్వరరావు, సుజాత ,ప్రకాశరావు, శివరాం, గురువయ్య, రికార్డు అసిస్టెంట్ పకీరయ్య ,ఆఫీస్ సబార్డినేటర్ అశ్వినీ దేవి ,ఆ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 1**

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చెరెడ్డివారిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై శుక్రవారం జరిగింది.సమాచారం తెలుసుకున్న ఎస్.ఐ రాజ్ కుమార్ హుటా హుటినా సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.ఎస్.ఐ తెలిపిన వివరాల మేరకు స్కూటి మీద భార్య భర్తలు కనిగిరి బంధువుల ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన మహిళను పరామర్శించి తిరుగు ప్రయాణంలో చెరెడ్డివారిపల్లి గ్రామం వద్దకు వచ్చి ఆగి ఉన్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లినట్లు స్థానికులు తెలియచేసారని తెలిపారు.ఈ ప్రమాదంలో సుబ్రమణ్యానికి తీవ్ర గాయాలైనట్లు,మహిళకు స్వల్ప గాయాలైనట్లు తెలియచేశారు.108 కి సమాచారం ఇవ్వడంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాజ్ కుమార్ తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐలను ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం**

**పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి**

**ఆరోగ్యం పై దృష్టి సారించాలి**

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1**

పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను కొనియాడారు. అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐ లను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐ లకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ దీపావళి పండుగ వారి జీవితాలలో మరిన్ని కొత్త వెలుగులను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు:** బాపట్ల హెడ్ క్వార్టర్ నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.వెంకటేశ్వర్లు అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందినారు.1990 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించినారు. వీరి సర్వీస్ లో 35 రివార్డులు ఒక అవార్డు ఉన్నది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. బాపట్ల హెడ్ క్వార్టర్ లో ఏస్.బి విభాగం నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.మాణిక్యరావు అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందినారు. 1983 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించినారు. వీరి సర్వీస్ లో 30 రివార్డులు 2 అవార్డు పొందినారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే ఎన్డీయే కూటమి ధ్యేయం

## దీపం - 2 పథకాన్ని ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములు





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 1**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల మ్యానిపిస్టో లో చెప్పిన మాటమేరకు ఏపీలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం తొలివిడతగా గిద్దలూరు పట్టణం, క్లబ్ రోడ్డులో గల భారత్ గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందని, మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన చంద్రబాబు డ్వాక్రా సంఘాలు, మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి ఎన్నో పథకాలు ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికల వేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని, ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటైన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అన్నారు. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు 'దీపం' పథకం ప్రవేశ పెట్టి 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారన్నారు. నేడు వంటింటి పై భారం తగ్గించడంలో ముందడుగుగా వేసి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారన్నారు.



మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలైన దీపావళి వెలుగులు నింపబోతున్నారన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా పగడ్బందీగా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందించిందన్నారు. అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకం అమల్లోకి వచ్చిందని, ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ను పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లోనే డి.బి.టి. ద్వారా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా నగదు జమ అవుతుందన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలియచేస్తుంది అని అన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల తాహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటదాసు, ఇంచార్జ్ ఎంపీడీఓ చెన్నారావు, ' పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, , పట్టణ మహిళలు పాల్గొన్నారు.

## అగ్ర తాంబూలం దేవాంగులకే

### ఫలించిన ఎమ్మెల్యేవ్యూహం



**చీరాల, నవంబర్ 01,పెన్ పవర్**

తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి, నియోజకవర్గంలో ఆ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ, బల మైన ఓటు బ్యాంకుగా,దేవాంగ సామాజిక వర్గీయులు నిలిచా రు. అదేవిధంగా కొండయ్య తె లుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యుడిగా, బాధ్యతలు చేప ట్టిన నాటి నుంచి, ఆయనకి వెన్నుదన్నుగా ఉంటూ వస్తు న్నారు. ఎన్నికల సమయంలో ఎవరు ఎన్ని విధాలుగా ప్రచా రాలు చేసినా, ఎంత మభ్య పె ట్టినా, చివరికి భయపెట్టినా వారు మారలేదు. అంతేకాదు తమ మద్దతు తెలుగుదేశం పార్టీకేనని స్పష్టం చేశారు. తర్వాత ఎన్నికలు జరగటం, కూటమి అధికారంలోకి రావ డం కొండయ్య ఎమ్మెల్యే కావ డం చకాచకా జరిగిపోయాయి. ఎమ్మెల్యేగా గెలిచినతరువాత, తనకు ఎన్నికల్లో అండదండగా నిలిచిన దేవాంగులకు, మొద టి నామినేటెడ్ పోస్ట్ ను కేటా యించి, వారి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు కొండయ్య. మున్సిపల్ స్టాండిం గ్ కౌన్సిల్ అంటే మున్సిపాలి టీకి సంబంధించిన కేసులు, కోర్టులో పరిష్కరించేందుకు, ఇతర న్యాయపరమైన సల హాలుఇచ్చేందుకు, ఒక న్యాయ వాదిని అధికారికంగా నియమి స్తారు. ఈ పోస్ట్ కి ఎంతోమంది పోటీపడినప్పటికీ, దీనిని మొ దటిసారి దేవాంగ సామాజిక వర్గానికి చెందిన రుద్ర కుమార్ కి ఇచ్చారు కొండయ్య. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏ మిటంటే, ఈ నియామకాన్ని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలపాలి. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో, మున్సిపల్ కౌన్సిల్లో తెలుగుదే శానికి పూర్తిస్థాయిలో బలం లే దు. అయినా రుద్ర కుమార్ కి, ఈ పదవి కేటాయించాలనే ఉద్దేశంతో, కొండయ్య తనదైన శైలిలో పావులు కదిపారు. ప్రతి పక్ష పార్టీకి చెందిన కౌన్సిలర్లు అనుకూలంగా వ్యవహరించే లా,వ్యూహం రచించారు.ఎమ్మె ల్యే వ్యూహం ఫలించింది. బు ధవారం జరిగిన కౌన్సిల్ సమా వేశంలో, సభ్యులందరూ ఏక గ్రీ వంగా, రుద్రకుమార్ ని ఎంపిక చేశారు. ఈ పరిణామం చీరాల రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. ఒకే దెబ్బకి రెం డు పిట్టలు అన్నట్లుగా, తాను పదవి ఇప్పించాలి అనుకున్న, దేవాంగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పదవి ఇప్పించ టంతో పాటు మెజార్టీ లేకపో యినా, కౌన్సిల్లో తాను చేసిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమో దం పొందేలా,ఎమ్మెల్యే చేయగ లిగారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం తో, నియోజకవర్గం రాజకీయా లలో కొండయ్య తనదైన ముద్ర వేసినట్లేనని విశ్లేషకులు అంటున్నారు.

# సీఎం చంద్రబాబు ఇళ్ల స్థలాల పంపిణీ హామీని అమలు చేయాలి

- పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి
- ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలి
- ఈనెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్జీలు ఆందోళనలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్




**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో శుక్రవారం బాపట్ల జిల్లా సమితి ముఖ్య నాయకుల సమావేశం బాపట్ల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జల్లి విల్సన్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చారని నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం ప్రజలు అనాసక్తి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇస్తున్న 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పిన ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థికసహాయం కూడా కేవలం రూ.1,80,000 లక్షలు మాత్రమే ప్రకటించటంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. దీంతో వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలంగానే ఉందన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు.

అదేవిధంగా పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లేఅవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలని కోరారు. అదేవిధంగా రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలాన్నారు

పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణం కోసం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ,వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు . ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని జల్లి విల్సన్ పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీ నాయకులు ప్రజా సంఘాలు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్ జేబీ శ్రీధర్, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్, దొంతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోలా వీరాంజనేయులు, గెల్ల వెంకటప్పయ్య, అక్కల నాగమణి, మేడ వెంకట్రావు, యాటగిరి శ్రీనివాసులు, మేకల రమణయ్య, పొట్లూరి అంకమ్మరావు, వీర్లంకమ్మ, యానాదమ్మ, ఎం సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా శ్రీశైలం కు ప్రత్యేక బస్సు సదుపాయం



**కావలి, పెన్ పవర్ నవంబర్ 1**

కార్తీక మాసం సందర్భంగా కావలి నుండి శ్రీశైలంకు వెళ్లే భక్తుల కొరకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్సులు నవంబర్ 3వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు కావలిలో బయలుదేరి సాయంత్రం శ్రీశైలం చేరుతుందని , సోమవారం తెల్లవారు జామున శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దర్శన అనంతరం 4వ తేదీ శ్రీశైలంలో బయలుదేరి కావలికి తిరిగివస్తుందని అయన వివరించారు. టికెట్ ధర 425 రూపాయలు మాత్రమే అని, రద్దీ దృష్ట్యా భక్తులు తమ సీట్లను ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని, టికెట్ బుకింగ్ చేసుకోదలచిన వారు సర్వీస్ నెంబర్ :7780 కొరకు నందు బుకింగ్ చేసుకొనవలెను లేదా కావలి బస్టేషన్ నందు రిజర్వేషన్ కౌంటర్ లో బుకింగ్ చేసుకొనవచ్చునని ,36 టిక్కెట్లు ఒకే బ్యాచ్ నందు ఉన్న ఎడల వారికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయగలమని,అవసరమైతే అదనంగా ఎన్ని బస్సులైనా నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇతర వివరాలకు, 9849850498 (మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ),9966009395 (అసిస్టెంట్ మేనేజర్ ),9493913989 (ట్రాఫిక్ సూపరింటెండెంట్ ) ఫోన్ నంబర్లను సంప్రదించాలని అన్నారు. కావున కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డియం రాపూరు శ్రీనివాసులు కోరారు.

## ఫుడ్ టెక్నాలజీ కోర్స్ చదవడం వలన అనేక రకమైన ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉపాధి అవకాశాలు

**డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ, రిటైర్డ్ ప్రొఫెసర్ హెడ్**





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 1**

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు దీక్షారంభం కార్యక్రమంలో భాగంగా కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ హెడ్ డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ చే శుక్రవారము మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫుడ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, మరియు ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్ అంటే ఏమిటి అని చాలా క్షుణ్ణంగా తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాల కోర్స్ లో భాగంగా విద్యార్థులకు అనుభవంతో కూడిన అభ్యాస కార్యక్రమాలు, పారిశ్రామిక పర్యటనలు, 5000 నుండి 15000 వరకు స్టైఫండ్‌తో పారిశ్రామిక శిక్షణ. కోర్స్ ముగిశాక అనేక రకమైన ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, కళాశాల లైబ్రరీ, క్రీడా మైదానం మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా మంచి ప్రోత్సహం అందిస్తుంది అని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల సూచనలతో విద్యార్థులు సబ్జెక్టు ను బాగా నేర్చుకోవాలి అని తెలిపారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ. ఏ. ఎం. డాక్టర్ యన్. వినోద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.